

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 16, జూలై 2025 | 16 పేజీలు


## నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



16వ పేజీలో...

## 42శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు బీసీలకు తీవ్ర

# అన్యాయం



- అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుంది
- బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తాం
- తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం
- 12 శాతమున్న ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా?
- 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటి..?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్..**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు.

2లో



## పంచాయతీ కోసం పిలిచి
# కత్తులతో చంపారు



- భార్యాభర్తల పంచాయతీలో డబుల్ మర్డర్
- ఇద్దరు మృతి మరో ఇద్దరి పరిస్థితి విషమం
- భార్య భర్తల పంచాయతీ వివాదంలో రాఘవపూర్ వాసి మృతి



2వ పేజీలో...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ
# పనుల వేగం పెంచాలి




- అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలి
- నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.. ప్రతిరోజు అధికారులు పరిశీలించాలి
- గడువులోగా ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇళ్లలో నిర్మాణం పనులు వేగం పెంచేల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఈ నెలాఖరులో బేస్మెంట్ వరకుపనులు పూర్తి చేయాలి అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లాలోని మండలాల అధికారులకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాల పనులు లను ప్రారంభించేలా అధికారులకు ఆదేశించారు

2వ పేజీలో...

# 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం

అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుంది
బీసీ జాబితా నుండి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తాం
తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలను ప్రజలకు వివరిస్తాం
12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా?
51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే
రిజర్వేషన్లు అమలు చేయడమేంటి..?
బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే
అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.....
బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సూచన
రాజకీయాలకు అతీతంగా బనకచర్ల విషయలో
సీఎంకు అండగా ఉంటామని వెల్లడి



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నామని 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కాబోతుందన ఈ నేపథ్యంలో తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని అయన కోరారు. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమేనని ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదని స్పష్టం చేశారు. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా సమష్టిగా క్రుషి చేద్దామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తోందని కొన్ని బీసీ సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. వైఎస్ హయాంలో ముస్లింలను బీసీల్లో చేర్చి 4 శాతం రిజర్వేషన్లను అమలు చేసిందని ఆ టైంలోనే బీసీ సంఘాలు అడ్డుకుని ఉంటే బీసీలకు అన్యాయం జరిగేది కాదని బండి సంజయ్ పేర్కొన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇప్పుడు 10 శాతం ఇస్తామంటున్నారు ఇది దారుణమన్నారు. వాస్తవానికి బీసీ జనాభా రాష్ట్రంలో 51 శాతం ఉందని సమగ్ర కుటుంబ సర్వేలోనే ఈ విషయాన్ని తేల్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించారని తెలిపారు. అంటే బీసీల సంఖ్యను 5 శాతం తగ్గించేశారని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అమలు చేస్తున్నారన్నారు. తద్వారా బీసీలకు దక్కే రిజర్వేషన్లు 32 శాతమేనని మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమేనని దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని అందులో ముస్లింలు లబ్ది పొందుతుండగా రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే... కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారని తెలిపారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అయినా ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పడం దుర్మార్గంగా ఆరోపించారు. ముస్లింలకు వందకు వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ వర్గాలకు ఎందుకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించరు? తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలని కేంద్ర సహాయ మంత్రి సంజయ్ డిమాండ్ చేశారు. 42కు 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటామని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీసీ సంఘాల నాయకులారా... మీ దురాలోచనను, మీ రాజకీయాలను పక్కనపెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలని కోరారు. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల వేగం పెంచాలి

అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలి
ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
ప్రతిరోజు అధికారులు పరిశీలించాలి
గడువులోగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇళ్లలో నిర్మాణం పనులు వేగం పెంచేల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఈ నెలాఖరులో బేస్మెంట్ వరకుపనులు పూర్తి చేయాలి అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లాలోని మండలాల అధికారులకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాల పనులు లను ప్రారంభించేలా అధికారులకు ఆదేశించారు ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్దిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను మండల స్పెషల్ ఆఫీసర్లు క్లస్టర్ ఆఫీసర్లు అధికారులు సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో దిరమ్మ ఇళ్లు మంజూరు అయినా లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు అధికారుల దృష్టికి తీసుకురావాలని నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత,, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, హౌసింగ్ పీడీ ప్రసాద్ డిపిఓ మదన్ మోహన్ ఎంపీడీవోలు హౌసింగ్ డి ఈ. భాస్కర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు








# పంచాయతీ కోసం పిలిచి కత్తులతో చంపారు

భార్యాభర్తల పంచాయతీలో డబుల్ మర్డర్
ఇద్దరు మృతి మరో ఇద్దరి పరిస్థితి విషమం
భార్య భర్తల పంచాయతీ వివాదంలో రాఘవపూర్ వాసి మృతి

**సుల్తానాబాద్ ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లిలో మంగళవారం భార్యాభర్తల పంచాయతీలో కత్తులతో దాడి చేయగా ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది వివరాల్లోకి వెళితే ఓదెల మండలానికి చెందిన మోటం మారయ్య రాఘవపూర్ కు చెందిన లక్ష్మి ్మ లకు పెళ్లి జరిగి 15 ఏళ్లు అవుతుంది. తరచుగా భార్యాభర్తలకు గొడవలు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం ఇరువూరు పంచాయతీకి కూసోగా పంచాయతీ లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడి ఒకరినొకరు కత్తులతో దాడులు చేసుకోగా అమ్మాయి తరపు వర్గం అబ్బాయి వర్గంపై కత్తులతో విచక్షణ రహితంగా కత్తులతో పొడవుగా అక్కడే ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో లక్ష్మీ ్మ భర్త మారయ్య సోదరుడు ఓదెల మండలానికి చెందిన మోటం మల్లేష్ (40) అక్కడే మృతి చెందాడు. భార్య లక్ష్మి ్మతో వచ్చిన పెద్దపల్లి మండలానికి చెందిన గణేష్ (35) ను పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. భర్త మారయ్య బంధువులు మోటం సారయ్య పరిస్థితి విషమం, మధునయ్య సహ పలువురికి గాయాలు కాగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏసీబీ గజ్జి కృష్ణ చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ పరిశీలిస్తున్నారు. సుగులాంబ పల్లి లో ఒక్కసారిగా కత్తులతో దాడులు, ఉద్రిక్తత వాతావరణం నెలకొనగా ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. లోతుగా విచారణ జరిపి నేరస్తులను పట్టుకొని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరిని హత్యచేసిన మావోయిస్టు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఫరాస్ గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు విద్యా రాయభారులు (టీచర్ల )ను మావోయిస్టులు హతమర్చారు. మృతదేహాలను పీలూరు గ్రామ అటవి ప్రాంతంలో పోలీసులు కనుగొన్నారు. వీరిలో వినోద్ మాడే అను ఉపాధ్యాయుడిని గ్రామస్తులు గుర్తించగా మరొకరి గురించి ఆరా తీస్తున్నారు. కాగా ఈ సంఘటనపై పోలీసులు అధికారికంగా ఎటువంటి ప్రకటన చెయ్యలేదని సమాచారం.

# ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
37,38 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీలు....
వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ప్రతి గడప నుండి విధిగా చెత్త సేకరణ జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధి లోని 37,38 డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతంలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శి ంచి సానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి నిర్వహణ విధానాన్ని అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాల ని ప్రతి డివిజన్ లో ఇద్దరు జవాన్ లు మాత్రమే విధులు నిర్వహించాలని ఆయా డివిజన్లలో పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జవాన్లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిబ్బంది హాజరు నిర్వహణ పారదర్శకం గా కొనసాగాలని నిర్దేశించిన ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లక్ష్యాలను జవాన్ లు చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# భార్య భర్తల పంచాయతీ వివాదంలో రాఘవపూర్ వాసి మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం మధ్యాహ్నం ఓదెల మండల కేంద్రంకు చెందిన మారయ్య కనకమ్మ దంపతుల మధ్య చోటు చేసుకున్న పంచాయతీ వివాదంలో రాఘవపూర్ వాసి మృతి చెందాడు. మారయ్య కనకమ్మల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో గత నాలుగు నెలల క్రితం శాంతినగర్‌కి చెందిన స్క్రాప్ వ్యాపారి జంపయ్య ఇంట్లో ఒక కార్యక్రమానికి తన బావను విందుకు పిలవడంతో మారయ్య వచ్చాడు. అనంతరం భోజనాల సమయంలో భార్య భర్తల మధ్య చిన్న వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మాట మాట పెరిగి జంపయ్య బావను కుటుంబ సభ్యులు కలిసి మారయ్యను కొట్టినట్లు ఒకరినొకరు పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. అప్పటి నుండి భార్యాభర్తలు వేరువేరుగా ఉండడంతో కుల పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్ణయించుకొని పెద్ద ఎత్తున సుగ్లాంపల్లి వద్ద గల సబ్ స్టేషన్ ముందు టెంట్లు, కుర్చీలు వేసుకొని మాట్లాడుకునే సమయంలో ఇరు వర్గాల మధ్య



పరస్పరం వాగ్వాదం చెలరేగింది. దీంతో కోపోద్రిక్కులైన ఇరువర్గాలు ఒకరిపై ఒకరు మారణాయుధాలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రాఘవపూర్ గ్రామానికి చెందిన గాండ్ల గణేష్ (41) తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో మృతుని బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ప్రభుత్వ హాస్పిటల్‌లో జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్ పోలీసులు మోహరించి ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత నిర్వహించారు. గాండ్ల గణేష్ శాంతినగర్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి జంపయ్య వద్ద ఎంతో నమ్మకంగా పనిచేసేవాడని మృతుని బంధువులు తెలిపారు. గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా జంపయ్య వద్ద పనిచేస్తున్న క్రమంలో వైన్స్ టెండర్లు వేసే క్రమంలో గణేష్ పేరు మీద టెండర్ రావడంతో వీరి స్నేహం మరింత దగ్గర అయినట్లు మృతిని బంధువులు పేర్కొన్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం అందుకున్న కొడిమ్యాల పోలీసులు మంగళవారం రోజున మధ్యాహ్నా సమయంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామ




సమీపంలో గంజాయి కలిగి ఉన్న మొట్టె రమేష్ ను కొడిమ్యాల ఎస్సై తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన మొట్టె రమేష్ తండ్రి ఎల్లయ్య 24 సంవత్సరాలు కులం కురుమ అనే వ్యక్తి అప్పారావుపేట గ్రామ సమీపంలో గంజాయి అమ్ముతున్నట్లు తెలుసుకొని పట్టుకున్నట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు. సదరు వ్యక్తిని విచారించగా ఇట్టి గంజాయిని మహారాష్ట్ర నాగపూర్ పట్టణంలోని గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేసి ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపాడని ఇట్టి విషయంపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

## యూరియా కొరత నివారించి, సరఫరా చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉంని, కొరతను నివారించి సరఫరా చేయాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కోరారు. మంగళవారం సిపిఐ ముత్తారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమై రైతులు తమ వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 17న జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం ఓదెలు, గుండ విజయ్, రేగుంట మహేష్, గంధం రాజయ్య, ముంజ సతీష్, సిహెచ్.రాజ్‌కుమార్, ఎం.చంద్రమౌళి, నల్లి శంకర్, జి.గంగయ్య తదితరులున్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయిర్ అందజేత

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండల కేంద్రం లో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం నారపాక బల్తగిరి జ్ఞాపకర్థం వారి తోటి మిత్రులు కలిసి వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు వారు మాట్లాడుతూ .దీని ద్వారా విద్యార్థులకు శుద్ధి చేసిన నీటిని త్రాగే అవకాశం లభించింది అని అన్నారు.వాటర్ ప్యూరిఫైయర్ ద్వారా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుద్ధి చేసిన నీటిని తాగే అవకాశం లభించిందన్నారు. బాల్త గిరి జ్ఞాపకార్థంగా ఆర్ఓఆర్ వాటర్ ప్యూరిఫైయర్ బిగించారు అరటి పళ్ళు పంపిణీ చేశారు వారి ఆత్మ శాంతించటానికి రెండు నిమిషాలు మోనం పాటించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు కొండ్రా రాంచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి , యువ నాయకులు కొక్కు ఉపేందర్, చేకూట శేఖర్, ఎద్దులాపురం వెంకటేష్, నల్వాల సుమన్, మడ్డి ప్రశాంత్, వెంకటేష్ , డీజే రాజు జాల మహేష్ చేకుట మోహన్, చాతరాసి ధర్మయ్య, చాత్రాశి లక్షీ మ్రరాజ్యం జంగం రవి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పురుగుల మందు సేవించి ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని రవీందర్ (40) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య బియ్యాని సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రవీందర్ టిబి వ్యాధితో బాధ పడుతూ చికిత్స తీసుకుంటుండగా కుమారుడు అజయ్ ఎలాంటి పనులు చేయకుండా, చదువుకోకుండా మద్యం సేవిస్తూ తిరుగుతూ ఉండే వాడని, మద్యం సేవించడం ఆపాలని, పొలం పనులకైనా ఆసరా కావాలని మందలించాడని, దీంతో వారిద్దరి మధ్య గొడవ జరిగిందని, దీంతో రవీందర్ క్షణికాశంలో ఇంటిలోకి వెళ్లి పురుగుల మందు సేవించాడని, దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నిందితునికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష

**రూ. 9500 జరిమానా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 4 సంవత్సరాల జైలు శిక్ష మరియు 9500 రూపాయల జరిమాన అవిధించిన న్యాయమూర్తి రత్న పద్మావతిజగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు కుంచెపు వేణు వయస్సు 26 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలిక బైక్ పై ఎక్కించుకొని ఊరు చివరకు తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించి ఆమె మెడలో ఉన్న బంగారు చైను ఎత్తుకొని వెళ్లిన ఘటనలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై 2019 సంవత్సరంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో అప్పటి కోరుట్ల ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కోర్టు కానిస్టేబుల్ హరీష్ సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదన వినిపించగా సాక్ష్యలను విచారించిన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి, కేసును విచారించగా నిందితుడు కుంచెపు వేణు వయస్సు 26 సంవత్సరాలు పై నేరం రుజువు కావడంతో 4 సంవత్సరాల జైలు శిక్ష మరియు 9500 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామ కృష్ణ రావు, అప్పటి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ హరీష్ మరియు సి ఎం ఎస్ కానిస్టేబుల్ లు రాజు, శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభి నందించారు.

## మైనర్ బాలికకు గర్భస్రావం కావడానికి మందులు విక్రయించిన మెడికల్ షాపు యాజమానిపై కేసు

**- రిమాండ్‌కు తరలింపు**

**- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు**

**- వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త:

మైనర్ బాలికకు గర్భస్రావం (అబార్షన్) అయ్యేలా మందులు విక్రయించిన మెడికల్ షాపు యాజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఓ మైనర్ బాలికను సిరిసిల్లకు చెందిన ఓ యువకుడు ప్రేమ, పెళ్లి పేరుతో శారీరకంగా వాడుకోగా బాలిక గర్భం దాల్చగా, ఆ గర్భం పోవడానికి సిరిసిల్ల పట్టణానికి చెందిన గీతాంజలి మెడికల్ షాప్ యాజమాని నల్లా శంకర్‌ను ఆశ్రయించి ఒక మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇవ్వమనగా ఓనర్ చట్ట వ్యతిరేకంగా ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భం పోవడానికి మందులు ఇవ్వగా, ఆ మందులను వేసుకున్న మైనర్ బాలికకు గర్భ స్రావం అయ్యిందని తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి గతంలో ఆ యువకున్ని మే 30న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, చట్టవ్యతిరేకంగా బాలికకు గర్భం పోవడానికి మందులు ఇచ్చిన గీతాంజలి మెడికల్ షాప్ ఓనర్ నల్ల శంకర్‌ను ఈ నెల 12న రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేకాడుతున్న నలుగురి పై కేసు నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

పేకాడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపల్లి మండలం లోని రాపల్లి గ్రామ శివారులో మంగళవారం పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పేకాట శిబిరంపై దాడి చేసి పేకాడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకుని వారి యొక్క 4 సెల్ ఫోన్లు,4 బైకులు, నాలుగు వేల రూపాయలు నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం

చందుర్తి,జూలై15: ప్రభాతవార్త:

ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఆవేదనతో బలన్మరణానికి పాల్పడి మృతి చెందిన కత్తి గణేష్ (30) మృతదేహం మంగళవారం రాత్రి స్వగ్రామం చందుర్తికి చేరింది.గత నెల 11 వ తేదీన మస్కట్ లో గదిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన గణేష్ మృతదేహన్ని వద్ద బంధువులు బోరున విలపిస్తూ గ్రామస్తులు కన్నీటి పర్యం తమయ్యారు.



## రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలి

### డివైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్

**చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్ డిమాండ్ చేశారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పథకాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటి వరకు అమలులో ఎలాంటి పురోగతీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేశారని, వారికి మద్దతుగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఈ పథకానికి నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ బ్యాగులు చిట్యాల పట్టణంలోని లయోలా హైస్కూల్‌లో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసి బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల శీనయ్య చారి మాట్లాడుతూ చిట్యాలకు చెందిన పూర్వ విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుతూ మా పాఠశాలకు వచ్చి, మా విద్యార్థులకు బ్యాగులు అందజేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ ఇమ్రాన్, మిడిదొడ్డి కరుణాకర్, బోయ సురేష్, ఏనుగు రామకృష్ణ, యాస రాజశేఖర్ రెడ్డి, బొప్పని లవ్ కుమార్, ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి, చొల్లేటి నరసింహ చారి, కవిత, జ్యోతి, నజీరున్నీసా, విజయ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదనంతో నలుగురికి చూపు అందియవచ్చు

చిట్యాల, జులై 15, ప్రభాతవార్త



నేత్రదానంతో నలుగురికి చూపు అందించని లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ, కోశాధికారి శ్రీకాంత్ లు అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన దోనూరు బుచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలిసిన క్లబ్ సభ్యులు వారి కుమారుడు జితేందర్ రెడ్డి ని కలిసి నేత్రదానం గూర్చి వారికి వివరించారు. నిర్రతనం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో నల్లగొండ నుండి ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చిరునవ్వుల చంద్రశేఖర్ సిబ్బంది నేత్రదానం సేకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. లయన్స్ క్లబ్ చిట్యాల సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాత్రికేయ సమస్యలపై నిరంతరం పోరాడతా

భీమారం/మేడిపల్లి ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలో మంగళవారం పిఎన్ఆర్ గార్డెన్లో జరిగిన ఉమ్మడి మేడిపల్లి మండల పాత్రికేయుల అభినందన సమావేశంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చీటీ శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా మండల పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవ చేస్తున్న పాత్రికేయులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ప్రభుత్వం తరఫున ప్రతి పాత్రికేయునికి అందాల్సిన సహకారాలు అందిస్తానని. పాత్రికేయుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. మేడిపల్లి మండల పాత్రికేయులు వారి సమస్యలను జిల్లా కమిటీకి తెలియజేస్తే ఎల్లవేళలా మేడిపల్లి పాత్రికేయులకు అండదండగా ఉంటానని, అలాగే తన గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్క పాత్రికేయునికి కృతజ్ఞతలు తెలియజేశారు. పాత్రికేయ వృత్తిలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుల తో పాటు మేడిపల్లి పాత్రికేయులు తిరుకోవేల శ్యాంసుందర్, మోత్కుల విజయ్, గంప రవీందర్, అందె అశోక్, పల్లికొండ గణేష్, రామ్ రెడ్డి, మ్యాకల కిషోర్, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, మహేష్ యాదవ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇంధనం ను పొదుపుగా వినియోగించాలి

కోరుట్ల, ప్రభాతవార్త : ..



ఇంధనంను పొదుపుగా వాడి అధిక కేంపిల్ సాధించిన కోరుట్ల డిపో ఆదర్శ డ్రైవర్లను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రశాంస పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా డిపోలో పనిచేస్తున్న బి.రాజ స్వామి, జూన్ నెలకు గాను 8392 కిలోమీటర్లు తిరిగి 1369 లీటర్ల ఇంధనం వాడి అత్యధికంగా 6.13రీలీశిలి తీసుకువచ్చి 70.65 లీటర్ల ఇంధనంను ఆదా చెయ్యడం జరిగింది. అలాగే తి.రాజరెడ్డి జూన్ నెలకు గాను 8231 కిలోమీటర్లు తిరిగి 1366 లీటర్ల ఇంధనం వాడి అత్యధికంగా 6.03రీలీశిలి తీసుకువచ్చి 49.62 లీటర్ల ఇంధనంను ఆదా చెయ్యడం జరిగిందని, కోరుట్ల డిపోలో పనిచేస్తున్న మిగతా డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని అత్యధిక కేంపిల్ సాధించి ఇంధనాన్ని పొదుపు చేసి డిపో అభివృద్ధికి, సంస్థ పురోగతికి పాటుపడాలని డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని ఓ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను స్థానిక శ్రీ శివ మార్కండేయ ఆలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 224 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 54 మంది మోతె బింద సమస్యతో బాధపడుతున్నవారిగా గుర్తించబడి, ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించారు.ప్రతీ ఒక్కరికి సుమారు రూ. 20వేల విలువ చేసే ఎల్వోఎల్ సర్జరీలు క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం వీరిని జూలై 17 ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు. ఈ కార్యవర్గంలో ఓ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు




# కోరుట్ల వార్త



## శ్రీ శివ మార్కండేయ ఆలయంలో ఆషాడ బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ ఆలయంలో ఆషాడంమాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు ఇంటికో బోనం చొప్పున పట్టణ వీధుల గుండా బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యంగా బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు, కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## గడి పాఠశాలలో విద్యార్థుల హెల్త్ చేకాప్ చేసిన వైద్య సిబ్బంది

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ కల్లూరు రోడ్ కోరుట్ల పాఠశాల యందు రాష్ట్రీయ బాల స్వాస్థియ ఆర్.బి. యస్. కే ,వైద్య సిబ్బంది విద్యార్థులను డెంటల్, అనేమియా, స్కిన్ తదితర రోగాలపై విద్యార్థులకు వైద్య పరీక్షలను మంగళవారం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,డాక్టర్ గంగాధర్, రాధ రాణి,భర్శవి,నిరోష, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, ధన లక్షి ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఎస్. ఐ. చిరంజీవి ని ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల నూతన ఎస్. ఐ. చిరంజీవి ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెట్టుపెల్లి లక్ష ్మణ్ మాదిగ ఆధ్వర్యం లో మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెట్టుపల్లి లక్ష ్మణ్ మాదిగ మాట్లాడుతూ పట్టణం లో మండలంలో ఎలాంటి అవాంచ నీయ సంఘ టనలు జరగ కుండా యువతను ప్రజలను సమ న్వయం చేయాలని ఈ మధ్య కోరుట్ల లో "క్రైం" పెరగడం వల్ల ప్రజల్లో భయాందోళ నలు పెరుగుతు న్నాయని వాటిని అదిగమించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల లచ్చయ్య, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల సాయికృష్ణ, బెక్కంఅశోక్, చిట్యాల రాజు, పాల్గొన్నారు..



# ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసి పరిస్థితి లేదు

### జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం రూరల్ రఘురాముల కోట గ్రామంలో నాయకులతో కలిసి మంగళవారం రోజు శ్రమ దానం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకులతో కలిసి చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వానికి కన్ను విప్పు కలగాలన్నారు పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ హయాంలో నెరవేరిందని అన్నారు బిఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి రోజు చెత్త సేకరణ దోమల స్ప్రే డ్రైనేజీ లు తీయడం చేపట్టామని రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని,గ్రామ పంచాయతీ



కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు పెండింగ్లో ఉన్న సర్పంచ్‌ల బిల్లు లు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇచ్చి తడి చెత్త పొడి చెట్టి వేరు వేరుగా చేసి చెత్త తీసుకుపోయేవారని కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ట్రాక్టర్ లో డీజిల్ పోసే స్థితిలో లేదు బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదు అన్నారు ఈ ప్రభుత్వానికి ఈ పేద ప్రజల ఆరోగ్యం పై కనీస సోయి కూడా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శానిటేషన్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి ఎల్లా రాజన్న నాదెం శంకర్ గంగాధర్ రాజన్న మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు హరీష్ అది రెడ్డి అరె రాజేందర్ ధర్మయ్య గంగన్న మహిళలు బస భాగ్య, లక్ష్మి మ్మ,రామ,తేజ,లక్ష్మీ మ్మ, రాజవ్వ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన జ్యోతి విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు ఈ నెల 11 నుండి 13 వరకు ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల లో జాతీయ స్థాయిలో నిర్వహించబడిన అండర్-14 మరియు అండర్-17 టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటారు.ఈ టోర్నమెంట్‌లో విష్ణు ఉత్తమ ఆల్‌రౌండర్‌గా, అక్రం షాఖాన్ ఉత్తమ బౌలర్‌గా, సాత్విక్ ఉత్తమ కెప్టెన్సీ కి ఎంపికై ప్రత్యేక గౌరవాన్ని పొందారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబర్చే విద్యార్థులే సమగ్ర వ్యక్తిత్వాన్ని సాధిస్తారని పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో ఇలాంటి విజయాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని పోటీలు ఎదుర్కొనగల మానసిక స్థైర్యం, క్రీడా స్ఫూర్తి వీరందరికీ అభినందనీయమని కొనియాడారు. పాఠశాల అందిస్తున్న ప్రత్యేకమైన శిక్షణా విధానం, ఆటలపై



అందిస్తున్న ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని తెలిపారు.విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే మా లక్ష్యమని చెప్పారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

### ఆర్డీవోకు ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కొడుకులు,కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది.ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది. కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్,మహేష్,కోడళ్లు గంగ,గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని,లేని తీరుకు జైలు శిక్ష,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు,కోడళ్లపై వయో వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు ఆదేశించారు.ఆ వృద్దురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ ,సత్యనారాయణ,తదితరులున్నారు.



# 16 సహకార సంఘాలకు ఎఫ్ పి వో నిధుల విడుదల

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని పదహారు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలకు ఎఫ్ పి వో లకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళ వారం నాడు అందజేశారు. హైదరాబాద్ లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జగిత్యాల జిల్లా కు సంబంధించి చెక్ ను జైన సొసైటీ చైర్మన్ సొల్లా నరేష్ కు అందజేశారు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లో పదహారు సహకార సంఘాల ను ఎఫ్ పి వో లు గా ఎంపిక చేసారు. ఇందుకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళ వారం విడుదల చేశారు. ఈ నిధులతో ఆయా సంఘాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. జిల్లాలో జగిత్యాల, రాయికల్, మల్యాల, కొడిమ్యాల, నంచర్ల, గొల్లపల్లి, వెల్గటూరు, జైన, ధర్మపురి, మల్లాపూర్, మెట్పెల్లి, భూషణ్ రావు పేట, బీర్పూర్, సారంగాపూర్, పైడి మడుగు, ఇబ్రహీం పట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను ఎఫ్ పి వో లుగా ఎంపిక చేశారు.





# రక్తదానం చేసిన ఎమ్మార్పీఏస్ నేత సతీష్

### -రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడినట్టే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే మరో ప్రాణాన్ని కాపాడినట్టే అని ఎమ్మార్పీఎస్ నేత, నక్క సతీష్ అన్నారు. భీమారం మండల పరిధిలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళ రక్తస్రావం తో మాతా శిశు ఆస్పత్రిలో బాధపడుతుందని వారి బంధువులు అత్యవసరంగా రక్తం కావాలని సతీష్ కు తెలుపగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మరణం ఎప్పుడు ఎలా వస్తుందో ఎవరికి తెలియదని బ్రతికుండగా మనం రక్తదానం చేస్తే పరోక్షంగా ఒక ప్రాణాన్ని కాపాడినట్టే అని అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లె అనిల్, వడ్లూరి హరీష్, ల్యాబ్ టెక్నీషియన్ గిరిధర్, మహిళా కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పీపీ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన న్యాయవాది రామకృష్ణ రావు ను మంగళవారం జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ పక్షాన సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. వారితో పాటి విద్యానగర్ వివేకానంద కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తన్నీరు పరంధాం ను మంగళ వారం ఎస్.కె.ఎన్.ఆర్ వాకర్స్ అసోసియేషన్ పక్షాన సన్మానించారు.

# అత్యవసర సమయంలో ప్లేట్లెట్లు దానం చేసిన పోలీస్ కానిస్టేబుల్

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన అసం లక్ష్మణ్ (52) ప్లేట్లెట్ల సంఖ్య 13,000 కి పడిపోవడంతో, అత్యవసరంగా ప్లేట్లెట్లు అవసరమైన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలిసిన వెంటనే, జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున కానిస్టేబుల్ రాజ్ కుమార్ ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుతూ ప్లేట్లెట్లు దానం చేశారు.అత్యవసర సమయంలో స్పందించడమే కాకుండా ప్లేట్లెట్స్ ను దానం చేసిన రాజ్ కుమార్ కు ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో స్పందించిన రాజ్ కుమార్ ఔదార్యాన్ని తోటి సిబ్బంది అభినందించారు

# ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## కమిషనర్ మోహన్

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాడిని సంరక్షి ంచాలని కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ప్రజలకు పూల మరియు పండ్ల చెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది కమిషనర్ మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అవసరం ఉన్న పూల పండ్ల మొక్కలు ఇవ్వడం జరుగుతుందని కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల, పండ్ల మొక్కలు తీసుకెళ్లాలని తెలిపిపారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు ఇవ్వడం జరుగుతుందని ఆ చెట్లను నాటి సంరక్షి ంచే బాధ్యత ప్రజలు తీసుకోవాలని ఆ చెట్ల ద్వారా మనకు గాలి ఆక్సిజన్ ఇస్తాయని



తెలిపారు. మెట్పల్లి పట్టణమును పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు ప్రజలు మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రపంచ యువత నైపుణ్యత దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ప్రపంచ యువత నైపుణ్యత దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోలవేణి భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపున్యాలను బయటకు తీసుకురావాలని, ప్రతి వ్యక్తి లో ప్రత్యేకమైన ఒక కల ఉంటుంది దానిని ప్రపంచానికి చూపాలని అన్నారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ పై యువత అవగాహన పెంచుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా బాలికలకు వ్యాస రచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అలియా మక్సూద్ , నెహ్రూ యువ కేంద్రం జిల్లా బాధ్యుడు మారం గణేష్, చైల్డ్ లైన్ కౌన్సిలర్ మానస, విళీళీ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, ఫౌజియా రిజ్వానా,మాధవి, జగన్, దేవస్వరూప, సాయిశిల్ప, మహిత, జమీల్, ఆయేషా, అతియా, అంబేద్కర్ పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్ ఆర్ఆర్ బి ఎస్ఎస్ సి బ్యాంకింగ్ పరీక్షలకు ఉచిత శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్ 4, ఆర్ఆర్ బీ ఎస్ఎస్ సీ, బ్యాంకింగ్ రిక్రూట్ మెంట్ల పరీక్షలకు ఉచిత కోచింగ్ ప్రోగాం వచ్చే నెల 25 నుంచి ప్రారంభించనున్నట్టు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మంతెన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు 150 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కోచింగ్ లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000 స్టైఫండ్ అందచేయనున్నట్టు తెలిపారు అర్హులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల పెద్దపల్లి కరీంనగర్) నిరుద్యోగ భ్యర్థులు వెబ్ సైట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. టిజిబిసిస్టడీసర్కిల్.సిజిజి. జిఓవి.ఇన్ లో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 11 వరకు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు డిగ్రీ పరీక్ష లో అత్యధిక శాతం మార్కులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుందన్నారు మరిన్ని వివరాలకు ఫోన్ 0878 2268686 ను సంప్రదించాలని బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవికుమార్ సూచించారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు హర్షనీయం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం,

-చొప్పదండి ఎమ్మెల్యే సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

-కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ కేబినెట్లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్ మాట్లాడుతూ 2023 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలో ప్రచారంలో భాగంగా నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభకు హాజరైన కాంగ్రెస్ అగ్ర నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తెలియజేశారని అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు క్యాబినెట్లో బీసీ రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ఇదంతా తమ వల్లే సాధ్యమైందని బిఆర్ఎస్ జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవిత సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంగా కెసిఆర్ చేయలేని పనులను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నందుకు జాగృతి నాయకురాలు సంబరాలు జరుపుకుంటున్నారా అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కడారి మల్లేశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంచర్ల రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు రాజేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్, నాయకులు జమాల్పురి రాజేందర్, ముమ్మాడి స్వామి రాజమల్లు, లింగాల అజయ్, గడ్డమీది గంగయ్య, సుల్తాన్, శ్రీకాంత్, జలంధర్, శ్రీను, చింటూ, మధు, మహేందర్, మహేష్, గణేష్, చిరంజీవి, జగన్మోహన్ రెడ్డి, కోలకాని సత్యం, పాషపు కిషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్3, గ్రూప్4, ఆర్ఆర్ బీ, ఎస్ఎస్ సీ, బ్యాంకింగ్ రిక్రూట్ మెంట్ల పరీక్షలకు ఉచిత కోచింగ్ ప్రోగాం ఆగస్టు 25 నుంచి ప్రారంభించనున్నట్టు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మంతెన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 150 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కోచింగ్ లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000 స్టైఫండ్ అందచేయనున్నట్టు తెలిపారు. అర్హులైనఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్) నిరుద్యోగ ఆభ్యర్థులు వెబ్ సైట్ లో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 11 వరకు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదం డ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. డిగ్రీ పరీక్ష లో అత్యధిక శాతం మార్కులు, రూల్ ఆఫ్ రి జర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0878 2268686 ను సంప్రదించాలన్నారు.

# మెట్‌పల్లి వార్త



## బాధ్యతలు స్వీకరించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవా రాం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



బాధ్యతలు స్వీకరించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవారం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జూనియర్ కళాశాల ఉపన్యా సకులకు కళాశాల ప్రిన్సిపల్గా ఉద్యోగ పదోన్నతలను చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మాక్లూరు లో రసాయన శాస్త్ర ఉపన్యాసకులుగా పనిచేసిన సంగెం దేవారాం స్థానిక మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పదోన్నతిలో నియమితులయ్యారు. పదోన్నతి పొందిన సంగెం దేవారాం మంగళవారం రోజు కళాశాలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఉపన్యాసకులు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన దేవారం ను శాలువాలతో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవారం కళాశాల ఉపన్యాసాకులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని కచ్చితంగా పాటించాలని విద్యార్థుల పురోగతికి, ఉన్నత ఫలితాల సాధనకు ప్రణాళిక బద్ధంగా పాటుపడాలని తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్(సౌర విద్యుత్ తయారీ) యూనిట్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి కంపెనీ ప్రతినిధి స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఈ యూనిట్ కోసం రెవెన్యూ శాఖ ఇచ్చిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి త్వరలోనే యూనిట్ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారుఇందిరా మహిళ శక్తి సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ని పర్యవేక్షి స్తున్న జిల్లా ఐకేపీ నాన్ ఫామ్ డి.పి.యం. నారాయణ మాట్లాడుతూ జిల్లా లో ప్రస్తుతం పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో జగిత్యాల రూరల్ మండలంలో తాటిపల్లి గ్రామంలో సౌర విద్యుత్ తయారీ యూనిట్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయా మండలాల్లో రెవెన్యూ శాఖ అప్పజెప్పిన ప్రభుత్వ స్థలంలో ఈ యూనిట్లని రెడ్ కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా మంగళవారం రోజున జున్న కంపెనీ రాష్ట్ర ప్రతినిధి రావడం జరిగిందని త్వరలోనే ఈ రెండు మండలాల్లో ప్లాంట్ల ఏర్పాటు పనులు ప్రారంభించ్నడ జరుగుతుందని ఒక్కో ప్లాంట్ దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఉంటుందని అన్నారువెంట జిల్లా ఎపియం కోల. శ్రీనివాసచక్రవర్తి మండల ఎపియం వోదెల.గంగాధర్ సి.సి. పోడేటి గంగారం అభ్యుధయ చైతన్య గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షురాళ్లు బక్కశెట్టి నర్సమ్మ వద్దురి లక్షి మ్మ వి.ఓ.ఏ లు బోలిశెట్టి.సురేష్ మెట్టు.హారిక, సమాఖ్య సభ్యులు మ్యాకల రాధ బూర్గుల. సునీత తదితరులు ఉన్నారు

# సిరిసిల్ల వార్త



## మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అనుకున్న సమయానికి కాలం అనుకూలించకపోయినప్పటికీ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన విద్యుత్ సరఫరాకు పాలకవర్గం, సిబ్బందితో కలిసి కృషి సలుపుతున్నట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. వర్షాకాలం ఆరంభమైనప్పటికీ సరైన వర్షాలు లేకపోవడంతో కలిగిన ఇబ్బందిని వినియోగదారులు రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి వినియోగదారునికి మెరుగైన విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు ఇస్తూ ఇబ్బందులను అధిగమించి పాలకవర్గం ముందుకు వెళుతున్నట్లు వివరించారు. అప్పుడప్పుడు జరిగే విద్యుత్ అంతరాయ నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్న వనరులను లూజ్ పోల్స్ నివారణ, ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్ల ఏర్పాటు తదితర సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సెస్ పరిధిలో రూ. 172 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు.



ప్రతినెల రెండు మూడు కోట్ల బకాయిలు వసూలు జరుగుతున్నాయన్నారు. వసూళ్లైన బకాయిలతో ప్రాధాన్యత క్రమంలో అవసరమున్న చోట వినియోదాలకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతినెల బకాయిలు వసూలు జరిగినప్పటికీ మళ్లీ ఏరియాస్ పెరుగుతున్నాయని, ప్రతినెల ఐదు కోట్ల బకాయిలు వసూళ్లు జరిగితే మరింత మెరుగైన సేవలు అందించవచ్చునని తెలిపారు. ఆ దిశగా సిబ్బంది పనిచేస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్క వినియోగదారుడు సహకరించాలని కోరారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు పాల్గొన్నారు.

## భూ రికార్డులుకు భద్రత లేదా!

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల తహసీల్దార్ కార్యాలయంలో గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులకు భద్రత లేకుండా పోతుందా అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. మండలములోని పెద్దలింగాపూర్ లో 1978 లో అప్పటి ప్రభుత్వం దళితులకు నివాస స్థలాలు కేటాయించినట్లు పేర్కొన్నారు.అప్పటి అధికారులు కొన్ని ప్లాట్లను కేటాయించకుండా విడిచిపెట్టారని సూచించారు.గతములో దళితులకు కేటాయించిన స్థలం హద్దులు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరగా స్పందన లేదన్నారు.1978 కి సంబంధించిన రికార్డు ప్రస్తుతం అందుబాటులో లేదని అధికారులు తెల్పడం బాధాకరమని తెలిపారు. 2023లో అప్పటి స్థానిక తహసీల్దార్ సహకారంతో భూమి సర్వే చేయడం జరిగింది.కానీ సర్వే చేసిన రిపోర్టు లభించడం లేదని వాపోయారు.గత రెండు నెలలుగా పెద్ద లింగాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు కార్యాలయం మరియు జిల్లా కార్యాలయం జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదని వాపోయారు.ఇప్పటికైనా అప్పటి ప్రభుత్వం కేటాయించిన నివాస స్థలాలకు హద్దులు ఏర్పాటు చేయాలని నర్సయ్య కోరారు.దీనిపై స్థానిక తహసీల్దార్ ఫారూక్ ను వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అనముల రాజేందర్ అధ్యక్షతన మంగళవారము స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఆయా పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లకు సంబంధించి ఇసుక రవాణా తదితర ముడి సరుకులపై సమీక్షి ంచారు. నిర్వహించిన గడువులోపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి జరిగేలా ఆయా పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు వారి ఇబ్బందులు తెలుసుకొని నిర్మాణ పనులను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, జిల్లా ఎస్ బి ఎం సురేష్, ఎంపీ ఓ సుధాకర్, ఏ ఈ భవ్య లతోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజల త్రాగునీటి కొరకు ఎంపీ నిధులతో బోర్

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని వీర్నపల్లి గ్రామం 7 వ వార్డులో మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్ష్మి నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో 7 వ వార్డులో ఉన్న ప్రజల మంచినీటి సమస్య ను తీర్చడానికి బోర్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిట్ల నాగరాజు, బందారి మహేష్, భట్టు పిర్యా, బానోత్ శ్రీనివాస్, పృథ్వీరాజ్, దేశరాజు కుమార్, దేశరాజు నారాయణ, గంగాధరి కుమార్, నేరెళ్ల ముత్యం, అధిక సంఖ్యలో కాలనీ మహిళలు ఉన్నారు .

## కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల కోసమే పని చేస్తుందని మానకొండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత పాలకులు పేదలకు ప్రొసీడింగ్ లు ఇచ్చారు తప్ప ఇండ్లు నిర్మించని ఘనత వారిదన్నారు.కాళేశ్వరం పేరిట దోచుకొని దాచుకున్నారే తప్ప చేసింది లేదన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.రెండేళ్ల పాలనలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతి పేద వాడికి అందేలా చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శించడం మానుకోవాలని వెంకటి సూచించారు.

## శ్రీకృష్ణదేవరాయ, కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉచిత డెంటల్ శిబిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఉచిత డెంటల్ శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. డాక్టర్ నికిత పళ్ళ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బ్రెష్ చక్కగా చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు కూడా డెంటల్ పరీక్షలు చేశారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు మీడియం హైస్కూల్ లో చదివిన నిఖిత ను కరెస్పాండెంట్ గుగ్గిళ్ల జగన్ గౌడ్ డైరెక్టర్ శైలజ లు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని నిరుపేదలైన 13 మందికి రూ. 4,15,500 ల సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారము పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ఆయావారికి చెక్కులను అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని సముద్ర లింగాపూర్ గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా గూటం శ్రీవాణి రూ 22 వేలు, మట్ట స్వప్నకు రూ.55 వేల చెక్కులను ఆయావారికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెల్లి రామచంద్రం, మాజీ సర్పంచ్ పూజ భూమరాజం ఆధ్వర్యంలో వారికి చెక్కులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. చెక్కుల మంజూరు కి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని జిల్లా సబ్ యూనిట్ అధికారి భూఖ్య మోహన్ పేర్కొన్నారు.ఇల్లంత కుంట ప్రభుత్వ గురుకుల పాఠశాల,కస్తూరిబా గాంధీ, బాలుర హాస్టల్,గాలిపెల్లి బాలుర హాస్టల్, రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆల్ఫా సైపర్ మెత్రిన్ అనే క్రిమి కీటక నివారణ మందును సోమవారం పిచికారి చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి వెంకట రమణ ప్రసాద్,ఆరోగ్య పర్యవేక్షకులు బి.జవహర్ మరియు ఆయా హాస్టళ్ల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాలు బలోపేతం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో ఉన్న ప్యాక్స్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ గా గుర్తింపు రావడం శుభ సూచకం అని ఇంచార్జి చైర్మన్ తిరుపతి పేర్కొన్నారు.హైదరాబాద్ రాజేందర్ నగర్ లోని వ్యవసాయ కళాశాల జయశంకర్ ఆడిటోరియంలో రైతు ఉత్పత్తి దారుల సమీక్ష సమావేశంలో సోమవారం ఆయన పాల్గొన్నారు.సిరిసిల్ల జిల్లాలో ఆరు సంఘాలు గుర్తింపు పొందగా అందులో ఇల్లంతకుంట సహకార సంఘం ఒకటన్నారు. మొదటి విడతగా సహకార సంఘానికి 3 లక్షల 16 వేల రూపాయల చెక్కును అందించారన్నారు.సంఘాల సమావేశంలో రాష్ట్ర సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ఎన్ ఏ ఎఫ్ సి ఓ బి చైర్మన్ కొండూరు రవీందర్ రావు,డిసివో రామకృష్ణ, రాజేంద్రప్రసాద్,రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని కంది కట్కూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మన రాష్ట్ర పండుగ బోనాల పండుగను సోమవారం విద్యార్థులచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగను ఆషాఢ మాసంలో ప్రారంభించి,శ్రావణ మాసం చివరి దాకా జరుపుకుంటారన్నారు.వర్షాలు బాగా కురవాలని,పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లక్ష్మి మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో సకలం దోచుకున్నారు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల గ్రామ ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం మంజూరులో డబ్బులు తీసుకొని ఇండ్లు మంజూరు చేశామని ఆరోపించడం ఏమైనా చర్య అని మండిపడ్డారు.సంక్షేమం పేరుతో సకలం దోచుకుని తొమ్మిదేళ్ల అరాచక పాలన సాగించారని ఫైర్ అయ్యారు.దోపిడి, కమీషన్ల పేరు మీద పాలన సాగించిన మీరు నిరుపేదల గురించి మాట్లాడం సిగ్గుచేటు అని అన్నారు.ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కొందరు బిఆర్ఎస్ నేతలు ఇసుక రెట్లు పెంచుతున్నారని ఆరోపించారు..నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తే జీర్ణించుకోక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.ఇసుక దందాలో వాటా ఉంది మీకు, స్మగ్లింగ్ లు నాయకత్వం వహించేది మీరు అని అనా న్నారు.కొందరు ట్రాక్టర్ యజమానులు ఇసుక విషయంలో సిండికేట్ గా ఏర్పడి రెట్లు పెంచి ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని అన్ని గమనిస్తున్నామని తెలిపారు.ఇసుక ధరలపై అధికారులు చర్చించి కొత్త పాలసీపై సమాలోచనలు జరిపే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది అని స్పష్టం చేశారు.9 ఏండ్ల పాలనలో పాలన సాతగాక ప్రజాపాలను బద్నాం చేసే కుట్రలు చేస్తున్నారు అని అన్నారు.ప్రజా ప్రభుత్వన్నీ విమర్శిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మండల కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు..

# శభాష్.. ఈ డ్రైవర్‌లు మన ఆర్టీసీకే ఆదర్శం..

### మైలేజ్ తేవడంలో గణపాటిలే..
### ఇరువురిని ఘనంగా సన్మానించిన డిఎం.. రవీంద్రనాథ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని, నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)కి అడుగడుగున గండాలే.. ఎప్పుడు ఆర్థిక లేమితో కొట్టుమిట్టాడుతున్న ఆర్టీసీలో తాము చేస్తున్న వృత్తిని దైవంగా భావించి, అటు బస్సు నడపడంలో తనను నమ్ముకుని తన వెనుక కూర్చున ప్రయాణికులను తన ముందు వచ్చే వాహానాలను డేఘూ కండ్లతో పసిగడుతూ, ఈ పోటి ప్రపంచంలో గతుకుల రోడ్లపై శిథిలావస్థకు వచ్చిన బస్సులతో సంస్థ ఇచ్చిన నిబంధనలు పాటిస్తూ, గత జూన్ మాసంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు యండి గౌస్‌పాషా, బి వెంకన్నలు అత్యధిక కెఎంపిఎల్ తీసుకువచ్చి, వేలాది రూపాయల డిజీల్ ఆదాచేసి హుజురాబాద్ డిపోకు ఆదాయం పెంచిన ఈ ఆర్టీసీ రథసారథులు డ్రైవరన్నలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ ఇరువురు డ్రైవర్లను శభాష్ అంటూ ఘనంగా సన్మానించారు. డ్రైవర్ యండి గౌస్‌పాషా 7070 కిలమీర్లు బస్సు నడిపి వాడిన ఇంధన 1106 లీటర్లు కాగా, ఆయన తెచ్చిన కెంఎపిఎల్ 6.39, మిగిల్చిన ఇంధనం 63.77 తీసుకువచ్చారని, మరో డ్రైవర్ బి వెంకన్న 7116 కిలోమీటర్లు బస్సును నడిపి వాడిన ఇంధనం 1106 లీటర్లు కాగా, ఆయన తెచ్చిన కెంఎపిఎల్ 5.69, ఆయన మిగిల్చిన ఇందనం 57.24 తీసుకువచ్చారని ఇలాంటి నిబద్దత గల డ్రైవర్లను మిగతా డ్రైవర్లు ఆదర్శంగా తీసుకోవాలని డిపో మేనేజర్ రవీంధ్రనాథ్ విజ్ఞప్తి చేసారు. డ్రైవర్ తన విధిగా మొదటి గేర్‌ను, రెండోవ గేర్‌ను తప్పకుండా వాడాలని అప్పుడే ఎక్కువ కెఎంపిఎల్ సాధించే అవకాశం మెండుగా ఉంటాయని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. ఇద్దరు డ్రైవర్లు మైలేజ్ తేవడంలో ఇద్దరు గణపాటిలేనని, ఆ ఇరువురిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. రానున్న రోజుల్లో డిపోలోని డ్రైవర్లు సంస్థ ఆర్థిక అభివృద్ధి కోసం అందరం కలిసి మరింత కష్టపడాలని అందరి సహాకారంతోనే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని డిఎం కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది, తోటి డ్రైవర్లు పాల్గొన్నారు.

### ఈ నెల 20న మల్లూరు, మేడారం స్పెషల్ లక్సరీ బస్సు యాత్ర..

ఆర్టీసీ (రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ) రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణికుల సౌకర్యార్థం తీర్థయాత్రలు, ఇతర విహారయాత్రలకు ప్రాధాన్యతనిస్తు ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు బస్సులు నడుపుతుంది. ఇప్పటికి గడిచిన మూడు మాసాలలో హుజురాబాద్ నుండి స్పెషల్ సూపర్ లక్సరీ బస్సును ప్రయాణికులు ముందుస్తుగా అడ్వాన్స్ బుకింగ్ చేసుకుని, తీర్థయాత్రలకు వెళ్లివచ్చినట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. అదే మాధిరిగా జూలై 20వ తేదిన హుజురాబాద్ నుండి సూపర్ లక్సరీ బస్సు మల్లూరు లక్ష్మినర్సింహాస్వామి ఆలయం, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర, లక్నవరం, రామప్ప ప్రాంతాలకు బస్సు బయలుదేరుతున్నట్లు డిఎం తెలిపారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు తిరిగి వచ్చే ఈ టూర్‌కు టికెట్ చార్జీలు పెద్దలకు 800రూపాయలు, పిల్లలకు 430 రూపాయలు చెల్లించవల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల ప్రయాణికులు మరిన్ని వివరాల కోసం డిపో మేనేజర్ నెంబర్ 99592 25924, ఎస్‌టిఐ నెంబర్ 97048 33971 నెంబర్‌లకు ఫోన్ చేసి అదనపు సమాచారం తెలుసుకోవచ్చని డిఎం రవీంద్రనాథ్ తెలిపారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

గొల్లపల్లి, ప్రభాతవార్త :







రైతులు వరి తదితర పంటలపైనే ఆధారపడకుండా ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. గొల్లపల్లి రెవెన్యూ శివారులో మల్లన్న పేటకు చెందిన రైతు బుర్రవేణి తిరుపతి ఆరు ఎకరాలలో ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రాగా మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారులు భాస్కర్, శ్యాం ప్రసాద్ లతో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం మొక్కలు, ఎరువులు, బిందు సేద్యం పరికరాలు రాయితీపై అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా నిత్యం అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు ఇవ్వాలని ఎక్కువ మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న (పెగడపల్లి)ఎం జె పి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ని వంటశాల, సరుకులు నిలువచేసే స్టోర్ రూము లను తనిఖీ చేశారు .విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న నిత్యవసర వస్తువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండకుండా పాఠశాలలోకి దోమలు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుంజపడుగు లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు లబ్ధిదారులు పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణం చేసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, ఆర్డిఓ మధుసూదన్, ధర్మపురి వ్యవసాయ సహాయ సంచాలకులు సి హెచ్ రాంచందర్ , తాహసిల్దార్ వరందన్, ఎంపీడీవో సామరాంరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఏ వో కరుణ, ఆర్ ఐ జీవన్, కార్యదర్శులు రాజిరెడ్డి, ప్రణవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుస్మిత, లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, ఏ ఇ వో కాసారపు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
# త్వరితగతిన పూర్తి చేయాలి

◆ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని సానిటేషన్ నిర్వహించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ , ఎంపీ ఓ మహేందర్, పి ఆర్ ఏఈ శంషార్ ఆలీ, ఆర్ఐ శ్రీనివాస్, ఏపీ ఒ అనిల్, పంచాయతీ కార్యదర్శి నవీన్, పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రరాములు గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### చేప పిల్లల ఉత్పత్తిపై జీవశాస్త్ర విద్యార్థులకు
# క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను, ఉత్పత్తి దశలను జీవశాస్త్రం చదివే విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మానేయ జలాశయం సమీపంలో నిర్వహిస్తున్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ తల్లి చేపల నుండి పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. తల్లి చాప నుండి గ్రుడ్ల ఉత్పత్తి మొదలుకొని వాటిని రైతులకు అందజేసే వరకు వివిధ విధానాలు, ప్రక్రియల గురించి మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవశాస్త్రం చదువు తున్న విద్యార్థులకు చేప చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎవరైనా పి.ఎం.ఎం.ఎస్.ఎస్.వై పథకం ద్వారా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. మత్స్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరాన్ని శిక్షణకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ మోడల్ స్కూల్‌లో
# ఇంగ్లీష్ పిజిటి పోస్ట్‌కు నోటిఫికేషన్

- ప్రిన్సిపాల్ జి. అనిత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ నందు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ క్లాసులు బోధించుటకు గాను గంటల ప్రాతిపదికన ఇంగ్లీష్ పిజిటి పోస్ట్ ఖాళీగా ఉందని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా.జి. అనిత తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పోస్ట్ కోసం సంబంధిత సబ్జెక్ట్ లో పీజీ, బిఎడ్ అర్హతలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 18న తెలంగాణ మోడల్ స్కూల్ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని, కావున ఆసక్తి ఉన్న అర్హులు మీ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.



# ప్రత్యేక అవసరాలున్న పిల్లలనూ దత్తతకు తీసుకోవాలి

◆ కలెక్టర్ పమేలా సత్పతి

◆ దత్తత కోరిన యూఎస్ఏ దంపతులతో ముఖాముఖి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

విదేశాల నుండి సైతం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఇక్కడి వారు సైతం పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి దంపతులు ఐదేళ్ల లోపు చిన్నారిని దత్తత తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దత్తత ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తు చేసుకున్న వారితో మంగళవారం వెబినార్ లో ముఖాముఖి నిర్వహించారు. వారి కుటుంబ నేపథ్యం, వృత్తి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలసదనం నుండి యూఎస్ఏ దంపతులకు దత్తత ఇవ్వనున్న ప్రత్యేక అవసరాలు ఉన్న ఐదేళ్ల చిన్నారిని చూపించారు. ఈ దత్తతకు సంబంధించి జిల్లా కలెక్టర్ తన నివేదికను తదుపరి దత్తత ప్రక్రియ కోసం దౌత్య కార్యాలయానికి పంపనున్నారు.



దత్తత ఉత్తర్వులు అందజేత: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్, హైదరాబాద్, తమిళనాడుకు చెందిన దంపతులు కరీంనగర్ శిశుగృహ నుండి పిల్లలను గతంలో దత్తత తీసుకున్నారు. ఈ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంగళవారం దత్తత ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఒ దర్హన పర్వీన్, పి.ఒ.ఎన్ ఐసి తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి పాల్గొన్నారు.

# బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్య తరగతులు

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణ ఇప్పిస్తూ భవిష్యత్తులో వారు విభిన్న రంగాల్లో రాణించేలా చూస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు. బధిర విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం ముగ్గురు ఒకేషనల్ టీచర్లను కేటాయించామని తెలిపారు. విద్యార్థులతో ముందుగా పిల్లో కవర్, బ్యాగ్ వంటి సులువైన వస్తువులను కుట్టించడం నేర్పించాలన్నారు. ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని, మార్కెటింగ్ పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు. బధిర విద్యార్థులతో సంభాషించే విధంగా 100 మందికి సైన్ లాంగ్వేజిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. టీచర్లు, ఇన్స్పెక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ఈ లాంగ్వేజ్ పై తొలుత శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారి నోట్ పుస్తకాలను, చేతి రాతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో మంచి పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇక్కడి సైన్స్ ప్రయోగశాలను ఆధునికంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఒకేషనల్ కోర్సుల కోసం అవసరమైన వస్తువులు సమకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమల ఉన్నారు.

# క్రిప్టో మోసంలో ఏ రాజకీయ నాయకుల పాత్ర ఉంది

## మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

క్రిప్టో కరెన్సీలో వందల కోట్ల రూపాయలు చేతులు మారి, చాలా మంది అమాయకులు నష్టపోయినట్లు వార్తలు వస్తున్నట్లు కరీంనగర్ మాజీ మేయర్, బిజెపి నాయకుడు యాదగిరి సునీల్ రావు తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం ఆయన నిర్వహించి మాట్లాడారు.. ఎంతో కష్టపడి సంపాదించుకున్న డబ్బును, ఏదో ఒక ఆశ చూపి, మోసం చేసి అమాయక ప్రజలను ముంచుతున్నారని తెలిపారు. క్రిప్టో కరెన్సీ మోసం చేసిన వారిపై పూర్తి స్థాయి విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీస్కోవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. క్రిప్టో కరెన్సీ మోసంతో కరీంనగర్ జిల్లాలో 400 కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగి, అమాయక ప్రజలు మోసపోయి డబ్బులు నష్టపోయారని వార్తల్లో వస్తున్నాయని ఆరోపించారు. క్రిప్టో కరెన్సీ చేతులు మారడంలో కొంత మంది పేరుగల రాజకీయ నాయకులు ఉన్నట్లు కూడ వార్తల్లో రావడం జరిగిందని తెలిపారు. ప్రజలను క్రిప్టో కరెన్సీ ద్వారా వందల కోట్లు మోసం చేసిన రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నా ఎంతటి స్థాయి నాయకులైన తప్పకుండ విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోస పోయిన అమాయక ప్రజల సొమ్మును రికవర్ చేసి, ఇప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని బీజేపి తరపున డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బీజేపి మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు, మానకొండూరు నియోజకవర్గం లో చరిత్రను తిరగ రాయడం ఖాయమని కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మానకొండూరులో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపీపీ, జెడ్పిటిసి లను గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మానకొండూరులో పార్టీ అధిష్టానం ఎవరికి బీఫామ్ ఇచ్చిన, వారి గెలుపు కోసం తమ వంతుగా కష్టపడి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత కరెంటు సన్న బియ్యం, కొత్త రేషను కార్డులు లాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. మానకొండూరులో



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధిని, 18 మాసంలోనే ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన అభివృద్ధిని పల్లెల్లో ప్రతి గడపగడపకు ప్రజల్లోకి తీసుకువెళ్లి జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ లను గెలిపించి ఎమ్మెల్యేకు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. పల్లెల్లో ఎన్నికలు వస్తే బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు. మానకొండూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధి తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక మెజార్టీతో గెలుపొందడం పక్కా అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.




## శ్రీకాంత్ గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలి

▶ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ నవీన్ గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ గౌడ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా తిరుమలగిరిలో గౌడన్న ల బాధలను చెప్పుకుందామని వెళ్తున్న ఎం. శ్రీకాంత్ గౌడ్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని వెంటనే విడుదల చేయాలని మానకొండూరు నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారులకు రావలసిన ఎక్స్గ్రేషియా ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. అంతేకాకుండా ప్రమాదవశత్తు మృతిచెందిన గౌడ కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందించాలన్నారు. శ్రీకాంత్ గౌడ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో మానకొండూరు మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాల రాములు గౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యువజన నైపుణ్యాల దినోత్సవం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో జూలై 15వ తేదీన ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం మంగళవారం రోజున ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధి యొక్క ప్రాధాన్యతను తెలియజేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఈ మాట్లాడుతూఈ ఆధునిక యుగంలో యువత చదువు మాత్రమే కాకుండా నైపుణ్యాల్లోను నిపుణులు కావాలని, నైపుణ్యం వృత్తి, ఆవిష్కరణ, స్వావలంబనకు దారి తీస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానైపుణ్య అభివృద్ధిపై ఉపన్యాస పోటీలు నైపుణ్యం నేటి యువతరానికి శక్తి" అనే థీమ్‌పై పోస్టర్ ప్రదర్శనలు కోడింగ్, క్రాఫ్ట్ మొదలైన నైపుణ్యాల ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ ఐ టి ఈ ఎస్ ట్రైనర్ శ్రీకాంత్, బ్యూటీ అండ్ వెల్నెస్ ట్రైనర్ కవిత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

◆ ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట:

రాజకీయ పార్టీలకు అతీతంగా ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని, పేదలకు ఆసరాగా సిఎం సహాయ నిధి ఉంటుందని ప్రభుత్వ విఫ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మాజీ బారాస పార్టీ సర్పంచ్ భర్త దండు ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషాతో కలిసి సిఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సిఎం సహాయ నిధి ఆసరాగా ఉంటుందని దండు ఐలయ్యకు 1లక్ష 75 రూపాయల చెక్కును అందజేశామని ఆయన అన్నారు. లబ్ధిదారు దండు ఐలయ్య ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుల పోచయ్య, బోయిని దేవరాజు, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో.. సిపిఐ అన్ని స్థానాలలో పోటి చేస్తుంది

## డబుల్ బెడ్‌రూం ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలి.. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల కాలపరిమితి, ఎంపిటిసి, జెడ్పిటిసిల కాలపరిమితి ముగిసిపోయి సంవత్సర కాలం గడిచిన ఇంత వరకు స్థానిక ఎన్నికలు జరిపించకపోవడంతో స్థానిక సంస్థల్లో సమస్యలు పేరుకుపోయాయని గ్రామాల అభివృద్ధి దెబ్బతిన్నదని, గ్రామ పంచాయితీలకు కేంద్రం నుండి రావల్సిన నిధులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయని, ఎన్నికలు నిర్వహించడంలో తత్సారం చేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం జమ్మికుంట పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానాలలో సిపిఐ పార్టీ పోటిచేస్తుందని పార్టీకి ప్రజల ఆధారణ పెరిగిందని శ్రీనివాస్ స్పష్టం చేసారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా మండలాల వారిగా సిపిఐ పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ ఎన్నికల కార్యచరణను రూపొందించు కుంటూ ముందుకు సాగుతున్నామని శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలుపే ధ్యేయంగా ఎన్నికల బరిలో పోటీకి నిలుస్తా మన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని అందుకు అనుగుణంగా క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించినటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నేటికి హుజురాబాద్ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు పంపిణీ చేయలేకపోవడం దుర్మార్గం అని, పేదలు నివాసాలు లేక అష్టకష్టాలు పడుతుంటే వేలాది కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, కనీసం నాణ్యతలేకుండా నిర్మించిన ఇండ్లను ప్రజలకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు. అనేక చోట్ల డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వాటికి మనుగడలేక శిథిలావస్థలకు చేరుకుంటున్నాయని, రాత్రివేళల్లో అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నప్పటికి అటు బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆ రెండు పార్టీలకు ఎంత ప్రేమ ఉందో.. స్పష్టం అవుతున్నదని సిపిఐ నేత శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు. తక్షణమే హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను తక్షణమే రాజకీయా పార్టీలకు అతీతంగా నిలువ నీడలేని నిరుపేదలకు తక్షణమే ఇండ్లు పంపిణీ చేయాలని సిపిఐ నేత శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఏమాత్రం జాప్యం జరిగిన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికి ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ కార్యదర్శులు ఐలయ్య, రత్నాకర్‌లతో పాటు రాంరెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్యలతో పాటు పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల చొరవతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురాం, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సుభిక్షంగా ఉండాలని, ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవం అని అన్నారు. 10 యేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం చేయలేదని, మన ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం కోసం రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రేవంత్, మండల ఉపాధ్యక్షుడు అరుణ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబుషి అజయ్, యూత్ నాయకులు రాచపల్లి రాజు, ఏరెడ్డి సతీష్, జావిద్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బండి పవన్, దీపక్, వెంకటేష్, అష్రఫ్, జాన్సన్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటి హాల్ పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలో దాదాపు కోటి రూపాయల నిధులతో చేపట్టిన ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ బస్టాండ్ పక్కన నిర్మాణం నిలిచిపోయి ఉన్న ఎస్సీ కమిటి హాల్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుజురాబాద్ పట్టణంలో 2018 లో ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ కు పనులు అప్పగిస్తే, నేటికి నిర్మాణ పనులు పూర్తి కాలేదని అన్నారు. 2023లో పనుల పూర్తి కోసం నిధులు కేటా యించిన తదనంతరం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయ కుండా కమ్యూనిటి హాల్ నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. నిర్మాణ పనులు పూర్తి చేయక దుర్గంధంతో నిండిపోయి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. తక్షణమే కమ్యూనిటి హాల్ ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని హుజురాబాద్ కమిషనర్ ను కోరారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితుల సమస్యలు పట్టనట్లు వ్యవ హరిస్తుందని ఆయన ఆరో పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల సంక్షేమం అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదని, గత ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకానికి మంగళం పాడిందని, ముఖ్యంగా హుజురాబాద్ లో రెండో విడత కింద ఇవ్వాల్సిన దళిత బంధు నిధులను నేటికి ఇవ్వకుండా కాంగ్రెస్ దళితులకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గం నుండి చేపట్టిన దళిత బంధు పథకంలో రెండో విడత నిధుల విడుదల కోసం దళిత ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉపాధి, బతుకుతెరువు కోసం గత ప్రభుత్వం దళిత బంధు కింద అందించిన మొదటి విడత మొత్తంతో లబ్ధిదారులు వ్యాపారాలు ప్రారంభించారని, అయితే చాలీచాలని మొత్తంతో వారంతా వ్యాపారాలు నెట్టుకు రావడం కష్టంగా మారిందని, అందుకే రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసి ఆయా పథక లబ్ధిదారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు పథకం పేరు మార్చింది తప్ప ఏ ఒక్క దళితున్ని నేటికి ఆర్థికంగా ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిజంగా దళితుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే హుజురాబాద్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, యాళ్ల సంజీవ రెడ్డి, కొడిమ్యాల పవన్, బొరగాల సారయ్య, కొండల్ రెడ్డి, మోడెపు వినయ్, క్యాస వెంకటేష్, తాళ్లపెల్లి దేవేంద్ర, రాజేష్ ఖన్న, కొండల్ రెడ్డి, చత్తర్ సింగ్, మొలుగురి రాజు, గుర్రం సంతోష్, తాళ్లపల్లి హరీష్, సుధాకర్, తూర్పాటి రమేష్, దళిత నాయకులు మరిపెల్లి శ్రీనివాస్, మల్లయ్య వేల్పుల ప్రభాకర్, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు నైపుణ్యత పెంచుకోవాలి

## -- కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ వెంకటేశ్వర రావు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు నైపుణ్యత పెంచుకోవాలని కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ కె. వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం అజీం ప్రేమ్ జీ ఆర్థిక సహకారంతో గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట నందు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకి ప్రకృతి వ్యవసాయం పట్ల నైపుణ్యత శిక్షణ, కషాయాల తయారీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్, డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ.... భూమిలో అధిక రసాయనాల ఎరువులు వాడటం మూలంగా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించిపోతున్నాయని, దీని మూలంగా నేల, మానవుని యొక్క ఆరోగ్యం దెబ్బతింటున్నదని, వాతావరణం కాలుష్యం అవడం జరుగుతుందని తెలియజేశారు. రానున్న రోజులలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించే విధంగా రైతన్నలు ముందుకు వచ్చే విధంగా ఉండాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామంలో బయో రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత ఈబిఆర్‌సి సెంటర్లు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యం, రాబోయే రోజుల్లో చేసే కార్యక్రమాల గూర్చి జె. విజయ్ (సేద్య విభాగ శాస్త్రవేత్త) వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంటల సాగులో అనుసరించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార్, కాషాయాల తయారీ గూర్చి బిఆర్సి ఇంచార్జ్ మురళీధర్, వై. వెంకటేశ్వర్లు శిక్షణ కి వచ్చిన రైతులకి వారి ముందట ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, బీజామృతం, అగ్ని అస్త్రం, పుల్లటి మజ్జిగ నీమస్త్రం వంటి కషాయాలను పూర్తిస్థాయిలో తయారు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో 180 మంది రైతులు, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ స్టాఫ్ తాపేశ్వర్, రంజిత్, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు మరింత వేగంగా చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ అరుణశ్రీని ఆదేశించారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రతి డివిజన్ స్థాయిలో చేపట్టవలసిన రోడ్ల మరమ్మతులు, వీధి లైట్స్ బిగింపు, డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ, పారిశుధ్యం, పచ్చదనం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు నిత్యావసర సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన ప్రాధాన్యతనివ్వాలని, రామగుండం మున్సిపల్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో పెండిరగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రహదారుల విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని డివిజన్లలో సౌరశక్తితో నడిచే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, పాత లైట్లను తిరిగి బదిలీ చేయాలని ప్రతిపాదించారు. వరదలు, వర్షపు నీటి నిల్వ నివారణకు అనుకూలంగా ఉండేలా మౌలికమైన డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి డివిజన్లో పార్కులు, చెట్ల పెంపకం, వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కూడా మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. ప్రతిపాదించిన పనులపై టెండర్లు వేగంగా పిలవాలని, పనులు నాణ్యతతో పూర్తి అయ్యేలా పర్యవేక్షణ కూడా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



# పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డులోని మహిళా స్వశక్తి భవన్‌లో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాలలో చేరడం వలన ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొంది పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సంఘాలలో చేరిన మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రజా మరుగు దొడ్డి ని పరిశీలించారు. ఆవరణ పరిశుభ్రం చేయించారు. అనంతరం గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్‌లో కొనసాగుతున్న వాల్ ఆర్ట్ పెయింటింగ్స్ పరిశీలించారు. డప్పు చప్పుళ్లతో రమేష్ నగర్‌లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కల్పించారు. ఎన్‌టిఆర్ నగర్‌లోని మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షి ంచారు. లక్ష్మీ ్మ నగర్‌లోని వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, నాగ భూషణం, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, మెప్మా టిఎంసి మోనిక, సిఓలు ఊర్మిళ, శ్వేత, శమంతకమణి, మెప్మా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# వివాదస్పదంగా మారిన మైసమ్మ గుడి నిర్మాణం

**❖అడ్డుకున్న మాజీ కార్పొరేటర్ ❖ ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు**

**❖ స్థానికులపై కేసు నమోదు ? ❖అధికార పార్టీలో ఉండి ఇవేం...**

**చేష్టలంటూ స్థానికుల నిలదీత**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థలోని ఓ డివిజన్‌లో వాడవాడల మైసమ్మ గుడి నిర్మాణం వివాదస్పదంగా మారింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన అధికార పార్టీకి చెందిన నేతలను విస్మయానికి గురి చేసింది. తాజా మాజీ కార్పొరేటర్లతోపాటు ఆశావాహులు కూడా ఈ మైసమ్మ గుడి ఏర్పాటు చేయించడంలో ఆసక్తి చూపిస్తున్నారు .ఈ క్రమంలో కొంతమంది తాజా మాజీలు డివిజన్‌లో అతి ఉత్సాహం వల్ల గొడవలు ఏర్పడుతున్నాయి. ఇటీవల కార్పొరేషన్ పరిధిలోని ద్వారకానగర్ ప్రాంతంలో మైసమ్మ గుడి నిర్మాణంలో తాజా మాజీ తన బలాన్ని ప్రదర్శించాడు. ఈ మధ్యకాలంలోనే రోడ్డు వెడల్పుతో పాటు కొత్తగా రోడ్డు వేయగా మైసమ్మ గుడి లేకపోవడంతో స్థానికులు మైసమ్మ గుడి నిర్మాణానికి ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గుడి నిర్మాణానికి ఓ ఆశావాహి ముందుకు వచ్చి నిర్మాణం మొదలుపెట్టించాడు. దీంతో ఆ తాజా మాజీ తనకు తెలవకుండా గుడి నిర్మాణం చేస్తారా అని కార్పొరేషన్ సిబ్బందిని పంపించినట్లు తెలిసింది. దీంతో స్థానికులు సదరు తాజా మాజీ నాయకునిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుడి నిర్మాణానికి సహకరించకపోగా, అధికార పార్టీలో ఉండి ఇవేం... చేష్టలంటూ స్థానికుల నిలదీశారు. ఈ విధంగా చిల్లరగా వ్యవహరించడం పట్ల స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా స్థానికులు గుడి నిర్మాణం విషయంలో తగ్గి చిన్నగా నిర్మాణం చేపట్టారు. అనంతరం తల్లికి మొక్కులు చెల్లించారు. అయితే మరుసటి రోజు ఇదే విషయంపై తాజా మాజీ స్థానికులతో మాట్లాడుతూ నాకు తెలవకుండా మీ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని బస్తివాసులపై ఆగ్రహం వ్యక్తం చేసి, స్థానికులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గుడి నిర్మాణానికి ఆశావాహులు సహకరించిన విషయాన్ని మనసులో పెట్టుకొని ఇలాంటి చిల్లర రాజకీయం చేస్తున్నాడని బాధితులు, స్థానికులు చర్చించుకుంటున్నారు. పైగా ఈ మధ్య అధికార పార్టీలో ఉంటూ బస్తీలలో పలు అనవసరమైన ఘటనలలో తల దూర్చి పంచాయతీలు పేరుతో బాధితుల నుంచి బాగానే వసూలు చేస్తున్నారని ఆరోపణలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వివాదం కాస్తా అధికార పార్టీ నేతలకు తలనొప్పిగా మారింది. రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈ వివాదం ఏ వైపునకు దారి తీస్తుందో చూడాలి మరి.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటనను అడ్డుకుంటారని ముందస్తు గ్రామ మాజీ సర్పంచులను అక్రమంగా పోలీసు వాళ్ళను పెట్టి అరెస్టు చేసి నిర్బంధించారని అన్నారు.ఈ సందర్భంగా కంకణాల జ్యోతిబసు బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ ప్రభుత్వాని మేము హెచ్చరిస్తున్నాం గ్రామ అభివృద్ధి చేసిన పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేసి మాజీ సర్పంచులను ఆదుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము లేని ఎడల ఈ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోనరావు పేట మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,అబ్బాపూర్ మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

# 18న మెగా జాబ్ డ్రైవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఎస్‌కెసి ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారితో ఈ నెల 18న మెగా జాబ్ డ్రైవ్ జరుగనుందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ క్రైకిషన్ ఓజా, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో 10 మల్టీ నేషనల్ కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నారని తెలిపారు. 2018-19 విద్యా సంవత్సరం నుంచి 2024!!25 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ మెగా జాబ్ డ్రైవ్‌లో పాల్గొనడానికి అర్హులని,, ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని ప్రాంత నిరుద్యోగ యువత ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఇందుకు అవసరమైన రెస్యూమ్, సర్టిఫికేట్లను జాబ్ డ్రైవ్‌కు తీసుకు రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849740479, 6301612712 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరా మహిళా శకి సంబరాల సభను విజయ వంతేం చేయండి

**◆జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను విజయ వంతం చేయాలని పెద్దపల్లి గ్రంథాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించే ఇందిరా మహిళ శక్తి సంబరాల సభ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు హాజరవుతిన్నారని జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళ సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎల్ఓసి చెక్ అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కోలా రాజేశ్వరి అనారోగ్య సమస్యలతో నిమ్స్ హస్పిటల్ చేరగా వారికీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశానుసారం ఎల్ఓసి చెక్కును స్థానిక నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రవీందర్ రావు,ఈర్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నం రమేష్,తమ్మడవేణి భూమయ్య, మ్యాకల రాజమౌళి,శాతల్ల కాంతయ్య, అవునూరి స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధుని ఆత్మహత్య

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఆరిసే గంగ నరసయ్య (59) అనే వ్యక్తిగత మూడు సంవత్సరాల క్రితం సెల్ఫ్ యాక్సిడెంట్లో తలకి తగిలిన గాయం వల్ల, గత కొద్ది రోజులుగా మతిమరుపుతో బాధపడుతున్నాడు. అదే బాధతో నిన్న రాత్రి సుమారు పది గంటలకి మోనో కార్పస్ అనే గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ కోరుట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయాడు మృతుని కొడుకు అరిసె రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కూతురున్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ సర్కార్ సంక్షేమ పథకాలు తెలపాలి

### డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రతి కార్యకర్త తెలపాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామంలోపల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగ గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి వారు మాట్లాడారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు . రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్



అధ్యక్షుడు పురం రాజేశం నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, అనుమల్ల సత్యం, గుంటి స్వరూప, గోస్కుల కొమురెళ్ళి, కొట్టె చందు, నూనె చందు, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, చిల్ల ఐలయ్య, పెరుక శ్రీనివాస్, బండారి రాజేశ్, నూనె శేఖర్, జహంగీర్, బండారి అఖిల్, వడ్లూరి నాగరాజు, రాజ్ కుమార్, చొక్కల్ల లక్ష్మణ్, గుర్రం చిన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఉత్తమ సహకార సంఘం అవార్డు ను ప్రధానం చేసిన మంత్రి తుమ్మల

### స్వీకరించిన చైర్మన్ వెల్మమల్లారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** నాబార్డ్ 44 వ వార్షికోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ అవార్డును గెలుచుకోవడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవార్డును హైదరాబాదులో ప్రధానం చేశారు ఈ అవార్డును సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి ముఖ్య కార్య నిర్వహణ అధికారి కళ్లెం తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ ముద్దా మహేష్ లు స్వీకరించారు. . సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, చొప్పదండి సంఘానికి ఎల్లవేళల జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు రవీందర్ రావు సీఈవో సత్య నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. సహకార శాఖ ద్వారా ఆడిటింగ్ సకాలంలో పూర్తి చేయించి, అన్నివిధాలుగా సంఘానికి మార్గ నిర్దేశం చేస్తున్న జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘ పాలకవర్గం సమష్టిగా సభ్యుల అవసరాలకు తగ్గట్టుగా తగు నిర్ణయాలు తీసుకొని, వాటిని సిబ్బంది ద్వారా అమలు పరిచి సంఘం ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నామని చెప్పారు. అప్పులు తీసుకొని సకాలం లో తిరిగి చెల్లిస్తున్న రైతుల వల్లే సంఘానికి పేరు రావడం జరిగిందని అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి చెప్పారు. సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మల్లేశం గారు, కార్యదర్శి కళ్ళెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

## రిజర్వేషన్ ఏదైనా అభ్యర్థి ఎవరైనా బిఆర్ఎస్ విజయం సాధించాలి

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**మల్యాల, ప్రభాతవార్త** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ ఏది వచ్చినా, అభ్యర్థిత్వం ఎవరికి ఖరారైన బిఆర్ఎస్ విజయం సాధించేందుకు కార్యకర్త స్థాయి నుండి ముఖ్య నాయకుల వరకు సమన్వయంతో కలిసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, మంగళవారం ఆయన మల్యాల మండలంలోని నూకపల్లి, రాంపూర్, ఓబులాపూర్, రాజారం గ్రామాలలో పార్టీ కార్యకర్తల సమావేశంలో త్వరలో జరగబోయే ఎన్నికలపై సమిష్టిగా ఎన్నికల్లో సమన్వయంతో విజయం సాధించేందుకుగాను దిశా నిర్దేశం చేశారు, బి ఆర్ ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి చేరవేసి, కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటుపడాలని సూచించారు, మండల పరిషత్, గ్రామపంచాయతీ రిజర్వేషన్ పద్ధతిలో మార్పులు వచ్చినట్లయితే రిజర్వేషన్ ఏదైనా బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కలిసికట్టుగా కష్టపడి పని చేయాలన్నారు, కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, పోతారం, నూక పల్లి సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ ఏడపల్లి అశోక్, ముత్యంపేట, రాంపూర్ తాజా మాజీ సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి లు, బి ఆర్ ఎస్ నాయకులు భూపతిరెడ్డి, వేణు రావు, గంగరాజం, పొన్నం మల్లేశం అమీర్ ,అల్లూరిఅనిల్ రెడ్డి, బూసి గంగాధర్, కిషన్ రెడ్డి, సుదర్శన్, మిట్టపల్లి దశరథం, జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో గోరింట వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోనిజ్ఞాన సరస్వతి దేవాలయం లోఆషాడమాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవ వేడుకలు జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లుఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలందరూ గోరింటాకును ధరించుకొని ఆటపాటలతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు కార్య క్రమానికి చొప్పదండి పట్టణంలోని అన్నపూర్ణ సెలక్షన్స్ నిర్వాహకులు గాలి అశోక్సరిత దంపతుల సహకారంతోచొప్పదండి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, నవ్య కుమార్ స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు గుర్రం ఆనంద రెడ్డి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం అరుణ జానపద కళారత్న జాతీయ అవార్డు గ్రహీత డోలక్ రాజు, గుర్రం మల్లారెడ్డి, సిరిపురం శ్రీనివాస్ స్వాతి తదితర మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చిట్యాల, జులై 15, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని రెండో వార్డులోని అయూబ్ నగర్ కాలనీకి చెందిన ఎస్కే సలీం అనారోగ్యంతో మరణించారు. మంగళవారం సలీం కుటుంబ సభ్యులను మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంత్ సింగ్ తదితరులు ఉన్నారు.

## కాలిగ్రఫీతో విద్యార్థులకు చేతిరాత అభివృద్ధి



**మల్యాల, ప్రభాతవార్త** రాబోయే కాలిగ్రఫీ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో చేతిరాత అభివృద్ధి చెందుతుందని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అన్నారు. మంగళవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కాలిగ్రఫీ నిపుణులు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కాలిగ్రఫీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతె శివ రామకృష్ణ మాట్లాడుతూ, కాలిగ్రఫి ఒక కళ అని, దీని వలన చేతి దస్తూరి అందంగా మారడంతో పాటు, విద్యార్థులలో ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోస్టర్ ను ప్రిన్సిపాల్ అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

**చిట్యాల, జులై 15, ప్రభాతవార్త చిట్యాల** పట్టణ ఆటో ఓనర్స్, డ్రైవర్ యూనియన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా జిట్టా స్వామి ఉపాధ్యక్షుడిగా గంగాపురం గణేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ డ్రైవర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల ముత్తయ్య, గండమల్ల శంకర్, మునుకుంట్ల శ్రీను, జిట్టా సైదులు, చింత సురేష్, మహేష్, బరల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాల్ తదితరులున్నారు.

## ఘనంగా పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు గంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మీ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిచొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్ మావురం రాములు పురం రాజేశం కన మల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ తోడేటి డేవిడ్ మునిగాల రాజేందర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నల్లాల అఖిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వేములవాడలో కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తుంది

- బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు
- రోడ్డు విస్తరణ లో కూల్చిన భవనాలను పరిశీలించిన చల్మెడ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడలో రోడ్డు విస్తరణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తుందని బి ఆర్ ఎస్ నాయకులు చెలిమెడ లక్ష్మీ   ్మనరసింహారావు అన్నారువేములవాడ రాజన్న ఆలయం ముందు నుండి తిప్పాపురం వరకు జరుగుతున్న రోడ్డు విస్తీర్ణ పనులను మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం లో కక్షపూరితంగా నెలరోజుల నుండి వేములవాడలో విధ్వంసం సృష్టిస్తున్నారని, వేములవాడ లో జరిగే పనులన్నీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలియకుండానే జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. నెల రోజులుగా విస్తరణ పనులు కొనసాగుతున్న ఒక్క తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయ లేదని ఎద్దేవా చేశారు. అలాగే తిప్పాపురంలో అర్ధరాత్రి బుల్డోజర్లతో వచ్చి భవన యజమానులకు సమయం ఇవ్వకుండా తెల్లారేసరికి ఖాళీ చేయాలని పోలీసుల పహారాలో బెదిరించి కూలగొట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగడం లేదని, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆరోపించారు. వేములవాడ నియోజకవర్గంలో రాచరికపు పాలన కొనసాగుతుందని, నిరాశ్రయుల ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ బాధితులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమకు నష్టపరిహారం ఇవ్వకుండానే భవనాలు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రామతీర్థపు రాజు, సిరిగిరి రామచంద్రం, ముద్ర కోలా వెంకటేశం,శ్రీకాంత్ గౌడ్,నరాల శేఖర్, గోలి మహేష్, గోస్కుల రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బండపల్లి గ్రామంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

చందుర్తి జూలై 15 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి రెండవ కేంద్రంలో అంగన్వాడి ఉపాధ్యాయు రాలు బుర్ర రేణుక ఆధ్వర్యంలో ఆరోగ్యలక్షి   ్మ కమిటీ సమావేశం మంగళ వారం జరిగింది, ఆరోగ్య లక్షి   ్మ కార్య క్రమం ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలకు బాలింతలకు వివరించారు. కమిటీ సమావేశానికి గర్భవతులు బాలింతలు ఏడు నెలల నుండి మూ డు సంవత్సరాల పిల్లల తల్లులు ప్రీ స్కూల్కి వచ్చే పిల్లల తల్లులు, మహిళా సంఘాల సభ్యులు,కిషోర బాలికల తల్లులు పాల్గొన్నారు ఈ కార్య క్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి నవ్య జ్యోతి కమిటీ కన్వీనర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక కమిటీ సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కల సకారం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### -చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్

చందుర్తి జూలై 15 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థుల కలలను సకారం చేసిన ఘనత కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు దక్కిందని చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ అన్నారు, బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20 వేల సైకిళ్లను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయాలని లక్ష   ్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు,కొన్ని కార్పొరేట్ సంస్థల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణీ చేస్తుంటే విద్యార్థుల కళ్ళల్లో ఆనందం కనబడుతుందన్నారు. విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్న మంత్రి బండి సంజయ్ కు అంబా ల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరుకు శుభవార్త

### -పక్షం రోజుల్లో ఇంటికే ఓటరు కార్డుఎప్పటికప్పుడు సమాచారం

ప్రభాతవార్త కోనరావుపేట:



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకున్నవారికి 15 రోజుల్లో ఓటరు కార్డు అందించాలన్న కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఓటర్లకు ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు (ఈపీఐసీ) చేసేందుకు నెలకు పైగా సమయం పడుతోంది. ఎన్నికల సంఘం తాజా నిర్ణయంతో 15 రోజుల్లో కార్డులు అందనున్నాయి. ఇందుకోసం ఈసీఐ నూతన ప్రామాణిక నిర్వహణ విధానాన్ని (ఎస్వోపీ) ని ప్రవేశపెట్టింది. ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) ఎపిక్ జనరేట్ చేపట్టిన రోజు నుంచి పోస్టల్ విభాగం ద్వారా చేరేంతవరకూ ఓటరుకు ఎస్ఎంఎస్ వస్తుంది.

**ఆన్లైన్లో చేయడం ఇలా..**

ఎన్వీఎస్పీ వెబ్సైట్లోకి వెళ్లి ఫోన్ నెంబర్ మెయిల్ ఐడి తో సైనప్ కావాలి. క్రియేట్ చేసిన ఆకౌంటు పై క్లిక్ చేసి పేరు, పాస్వర్డును నమోదు చేయాలి. సైనప్ అయిన మెయిల్ ఐడీకి ఓటీపీవస్తుంది. తర్వాత మొబైల్ నంబర్, పాస్వర్డ్, క్యాప్చా నమోదు చేసి ఓటీపీతో లాగిన్ కావాలి. కొత్తగా నమోదు చేసుకునే వారు (ఫారం6) వ్యక్తిగత వివరాలు, చిరునామా నమోదు చేయాలి. అందులో పేర్కొన్న డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలి. మరోసారి వివరాలను సరిచూసుకొని సబ్మిట్ చేయాలి.స్టేటస్ తెలుసుకోవచ్చుఎన్వీఎస్పీ పోర్టల్ మొబైల్ నంబరు, పాస్వర్డు, క్యాప్చా నమోదు చేసి ఓటీపీతో లాగిన్ కావాలి. ట్రాక్ అప్లికేషన్ స్టేట స్పై క్లిక్ చేయాలి. దరఖాస్తు చేసిన సమయంలో ఎస్ఎంఎస్ వచ్చిన రెఫరెన్స్ నమోదు చేయాలి. రాష్ట్రం ఎంపిక చేసుకొని సబ్మిట్ చేస్తే అప్లికేషన్ స్టేటస్ తెలుస్తుంది.

**ఓటర్లకు మంచి అవకాశం**

**-వరలక్షి   ్మ తహసీల్దార్**

కోనరావుపే గతంలో ఓటరు కార్డు కోసం దరఖాస్తుచేస్తే కార్డు చేతికి రావడానికి చాలా రోజులు పట్టేది. కొత్తగా నమోదు చేసుకున్న వారు ఓటు వేయడానికి ఇబ్బంది పడేవారు. ఎన్నికల సంఘం తాజా నిర్ణ యంతో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో ఓటరు కార్డు రానుంది. కొత్తగా నమోదు చేసుకునేవారు, ఇదివరకు జారీ అయిన ఓటర్ల కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తహసిల్దార్ కోరారు

## టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయండి

### కలెక్టర్కు తల్లిదండ్రుల వేడుకోలు

ప్రభాతవార్త కొనరావుపేట:



మండలంలోని కనగర్తి ప్రాథమిక పాఠశాల (ఎస్టీకాలనీ)లోఉపాధ్యాయుల డెప్యూటేషన్ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థుతల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు జిల్లాకలెక్టర్, జిల్లావిద్యాధికారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ కాలనీపాఠశాలలో 23 మంది విద్యార్థులున్నారని. ఇందులో పని చేస్తున్న ఇద్దరుఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు డెప్యూటేషన్పై వేరే పాఠశాలలకుకేటాయించారని అన్నారు. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగాతయారైందని వాపోయారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రైవేట్ పాఠశాలలోచదువుతున్న తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని,ఇప్పుడు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు పంపిస్తే ఎలా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బెంద్రపు జ్యోతి,సభ్యులు లత. నవ్య, అంజవ్వ, భార్గవి. లత తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:




ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్లో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 9 నుంచి 12వ తరగతి వరకు అందుబాటులో ఉన్న వొకేషనల్ కోర్సులైన రిటైల్ మార్కెటింగ్, బ్యూటీ అండ్ వెల్నెస్ అంశాలపై విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో నైపుణ్య విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. వొకేషనల్ ట్రైనర్లు వెంకట రాజం, రత్న విద్యార్థులను ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలతోనే జీవాల సంరక్షణ

### గంగిపల్లిలో గొర్రె కాపరులకు అవగాహన సదస్సు

మానకొండూర్, ప్రభాతవార్త:



గొర్రెలను సంరక్షి   ంచుకోవడం కోసం, గొర్రె కాపరుల్లో సరైన అవగాహన లేక మందలు వృద్ధి చెందడం లేదని, గొర్రెల పోషణ సరిగ్గాలేక సీజనల్ లో వచ్చే వ్యాధులపై సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో గొర్రెలు మృత్యు వాతకు గురవుతున్నాయని, గొర్రె కాపరులు సరైన జాగ్రత్తలు పాటించాలని ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్ర డాక్టర్ సాయి చైతన్య తెలిపారు. మంగళవారం మండలంలోని గంగిపల్లి గ్రామంలో ప్రాథమిక గొర్ల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు జిల్లాల పరశురాములు ఆధ్వర్యంలో గొర్రెల, మేకల సంరక్షణ, వ్యాధుల నివారణ గురించి గొర్రె కాపరులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్ర డాక్టర్ సాయి చైతన్య, డాక్టర్. అరవింద రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ సుస్మిత రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు సీజనల్ గా వచ్చే వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉంటూ కాపాడుకోవాలని, అంతే కాకుండా సమయానికి పశువులకు టీకాలు వేస్తుండాలని సూచిం చారు. జీవాలను కాపాడుకోవడానికి పలు అంశాల పై అవగాహన కల్పించారు. పొట్టేలు, పిల్లల ఎదుగుదల విషయంలో మెలుకువలు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ బీర్ల కనకయ్య, టి జి పి ఎస్ బి సి ఎస్, జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సందబోయిన ప్రసాద్ యాదవ్, మండల నాయకులు జెట్టి కొమురెల్లి యాదవ్, యాదవ సంఘం కార్యదర్శి చౌదరి ఐలయ్య యాదవ్, నర్సాని లక్ష్మయ్య , జింక రాజ్ కుమార్, రాధారపు సమ్మయ్య, నూకల రాజయ్య, రాదరపు కొమురయ్య, నల్లగళ పోషాలు, జిల్లాల రాజమల్లు, రవి ,ఓదెలు,తిరుపతి,సంపతి కాపర్లు పాల్గొన్నారు.

## షీ టీం అవగాహన సదస్సు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి శాంతి నగర్‌లోని శ్రేయ ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఇన్‌చార్జ్, ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహాలత, మోనిక, సురేష్, ప్రిన్సిపాల్ మహమ్మద్ షాబాద్ తదితరులున్నారు.

## సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై హత్య నేరం కేసు నమోదు చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై హత్యా నేరం కేసు పెట్టి జైలుకు పంపాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి అందజేశారు. సంగారెడ్డి జిల్లా పాషా మైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో 52 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, మరో 34 మంది వివిధ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని, 8 మంది కార్మికుల శవాలు కూడా దొరకకుండా కాలి బూడిద అయ్యాయని అన్నారు. ఈ ప్రమాదానికి కారణం అయినా సిగాచి యాజమాన్యంపై హత్యా నేరం కేసు పెట్టి జైలుకు పంపాలని, ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకోవాలని, చనిపోయిన కార్మికులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 50 లక్షలు చెల్లించి, ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వారికి మెరుగైన వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు జి.జ్యోతి, సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వెంకటస్వామి, టియుసిఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, నాయకులు జి.సత్యనారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, ఐ.రాజేశం, ఎడ్ల రవికుమార్, ఆర్.మల్లయ్య, బాలకృష్ణ, బాబు, కె.మల్లేశం పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులుగా గండు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పిఆర్‌టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా గండు కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కానుగంటి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్




అసిస్టెంట్ పనిచేస్తున్న కృష్ణమూర్తి నాలుగు సంవత్సరాలుగా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కొనసాగుతూ అధ్యక్షులుగా నియమితులవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ అరెంద ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తమ నియామకం పట్ల రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## 24 గంటల్లో దొంగను పట్టుకున్న పోలీసులు

మంథని రూరల్ ప్రభాతవార్త



మంథని బస్ స్టేషన్లో బస్సు ఎక్కుతున్న రూ .50 వేలను దొంగ తనం చేసిన వ్యక్తిని 24 గంటల్లో పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి మంథని బస్ స్టేషన్ లో సోమవారం మధ్యాహ్నం మల్లె పెల్లి గ్రామానికి చెందిన విజ్జగిరి బానయ్య కేడీసీసీ బ్యాంకులో రూ.50వేలను తీసుకొని పని నిమిత్తం కరీంనగర్ కు వెళ్లడానికి మంథని బస్టాండ్ లో బస్సు ఎక్కి కూర్చున్నాడు. ఆ తర్వాత కండక్టర్ టికెట్ డబ్బులు అడగగానే తన ప్యాంటు జేబులో ఉన్న డబ్బులు తీసి ఇద్దామని చూసేసరికి తన జేబులో ఉన్న డబ్బులు 50 వేల రూపాయలు కనిపించక పోవటంతో బస్సు ఎక్కే సమయంలో చాలామంది గుంపులుగా ఉన్నారని అట్టి సమయంలో ఎవరో తన డబ్బులను దొంగిలించారని పోలీసులకు చేశారు. దానిపై విచారణ చేసిన మంథని పోలీసు వారు దొంగతనాన్ని పాల్పడిన కోట రాజయ్య రామగుండం మండలం పెద్దంపేట గ్రామం కాగా ప్రస్తుతం శ్రీపాద కాలనీ మంథని లో ఉంటున్న అతన్ని 24 గంటల్లో పట్టుకొని అతని వద్ద నుండి రూ. 29,500లను స్వాధీన పరుచుకొని తదుపరి చర్య నిమిత్తం అరెస్టు చేసినట్టు ఎస్సై రమేష్ తెలిపారు. కాగా. దొంగతనాన్ని తొందరగా చేదించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్ల శివకుమార్, ఆదేశ్ లను మంథని ఎస్ఐ రమేష్ , సిఐ రాజు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల భేటి లో పాల్గనండి



మంథని ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని45 వసంతాల వేడుకలు విజయ వంతం చేయాలని పూర్వ విద్యార్థులకు కొండేల మారుతి పిలుపు నిచ్చారు.మంథనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైన 45 వసంతాల నేపథ్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన పోస్టర్ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుబది ఐదు వసంతాల వేడుకలలో భాగంగా సాహిత్య సాంస్కృతిక క్రీడా వి!!న పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ డిగ్రీ చదువుకున్న వారిలో 1111 మంది పూర్వ విద్యార్థుల ను సమీకరించ నున్నామన్నారు.కళాశాల విద్యారంగ అభివృద్ధికి అందరం సమిష్టి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. 1981 2025..మధ్య కాలం లోపనిచేసిన భోధన సిబ్బందిని చదువుకున్న వారై వృత్తి హోదాలలో సమున్నతులైన వారిని సముచిత తరహాలలో సత్కరించుకునే కార్యాచరణ సిద్దమైనట్టు మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఒ రూా, లెక్చరర్స్ పర్వయ్య,కర్నాటి కృష్ణ, అడేపు సతీష్, ఆడేపు లక్ష్మీ నారాయణ, తిరుపతి, కవయిత్రి వానవామల అరుణాదేవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల



కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు వస్తున్న సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పరిశీలించారు. పెద్దపల్లి నియోజకవర్గం నుండి మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీడ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలున్నారు.

# మంథని వార్త

## నూతన సభ్యత్వాల సమస్య పరిష్కరించాలని వినతి

మంథని ప్రభాతవార్త



మత్స్యశాఖ సొసైటీ కి సంబంధించి నూతన సభ్యత్వాల సమస్యల పైన మత్స్యశాఖ కమిషనర్ నిఖిల కు మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేణి క్రాంతి కుమార్ వినతిపత్రం సమర్పించారు. మంగళవారం హైదరాబాద్ ఫిషరీస్ కార్యాలయంలో మత్స్య శాఖ కమిషనర్ నిఖిలను పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతారవేణి క్రాంతి కుమార్ కలిసి సమస్యల పైన వినతిపత్రం సమర్పించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించి అండగా ఉండాలని ఆయన తెలిపారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మృతి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొప్పుల రంగారావు (90) మంగళవారం హైదరాబాదులో మృతి చెందాడు.ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన రంగారావు ఆ కాలంలోనే మంచి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారు.ఈయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సంతాపం వెలబుచ్చారు.

## సింగరేణి డ్రైనేజ్ పనులు నిలిపివేయాలి

### వర్షాకాలం వరదల వల్ల డ్రైనేజ్ నీరు పాఠశాల లోకి చేరే అవకాశం పిల్లల భవిష్యత్తో చెలగటమడితే ఊరుకోము



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నుండి కొత్తగా ఏర్పడిన లద్నాపూర్ ఫ్లాట్ల డ్రైనేజ్ నీరును తీసుకువెళ్ళే ప్రయత్నం సింగరేణి చేస్తుందని వెంటనే ఈ డ్రైనేజీ పనులను దారి మళ్ళించాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చిన్నపిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని ఈ డ్రైనేజీ ఏర్పడితే వర్షాకాలం వరదల వల్ల పాఠశాలలోకి డ్రైనేజీ మీరు చేరి పిల్లలు అనారోగ్య పాలయే అవకాశం ఉందని, ఇది వ్యవసాయ భూములకు ఉపయోగపడే కాలువ అని అన్నారు.వర్షాకాలంలో రామగిరి ఖిల్లా నుండి మరియు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నుండి ఈ కాలువలోకి వరద నీరు వస్తాయని, ఇప్పుడు ఇక్కడ డ్రైనేజీ నిర్మిస్తే డ్రైనేజీ నీరు అంతా పాఠశాలలోకి ప్రవహిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం ఇక్కడ చదువుకుంటున్న పిల్లల ఆరోగ్యం పై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఈ డ్రైనేజీ పనులను అడ్డుకుంటామని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం రత్నాపూర్ గ్రామపంచాయతీ యొక్క అనుమతి తీసుకోకుండా ఈ డ్రైనేజీ పనులు ప్రారంభించినట్లు గ్రామపంచాయతీ సిబ్బంది చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఈ డ్రైనేజ్ పనులను దారి మళ్లించాలని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిదురాల శివకుమార్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సారు...మాకు రోడ్డు వేయించరు..

◆చెడిపోయిన కేజీబీవి పాఠశాల రోడ్డు

◆వీధి లైట్లు వెలగక ఇబ్బందులు

◆రోడ్డు వేయించాలని విద్యార్థినిల తల్లిదండ్రుల వేడుకోలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

కేజీబీవీ పాఠశాల కు వెళ్లే రోడ్డు చెడిపోవడం, రాత్రిపూట వీధిలైట్లు వెలగకపోవడంతో పాఠశాలకు రాత్రి, పగలు విధులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కస్తూరిబా గాంధీ పాఠశాల ఊరి చివరలో చెరువు పక్క ఉండడం పాఠశాలకు వెళ్లే దారి కంకర తేలి శిథిలమవడంతో పాఠశాలకు నిత్యం విధులకు వెళ్ళే ఉపాధ్యాయినీలు, వర్కర్లు విద్యార్థినిలను వారాంతపు సెలవులో చూడడానికి పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులు కంకర తేలిన దారిపై నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతం లో వర్షాకాలం లో వర్షాలతో చెరువు నిండడంతో పాఠశాల గేట్ వరకు నీరు చేరి పాములు రావటంతో విద్యార్థినిలు,వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురయ్యారు.పాఠశాల



దగ్గరలో అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసి మధ్యలో నిలిపివేయడంతో రాత్రి పగలు తేడా లేకుండా అందులో కొంతమంది మద్యం సేవిస్తుండడంతో విద్యార్థులతో పాటు పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయిని లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాల వరకు రోడ్డు నిర్మించాలని కోరుచున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణం న్యూ హరిజనవాడ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రిటైర్డ్ విద్యాధికారి మ్యాన రాజయ్య మంగళవారం ఐడి కార్డులు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ధర్మపురి పట్టణానికి చెందిన రాజయ్య పేద విద్యార్థులకు తన వంతు ఏదైనా సహకారం అందించాలని భావించి వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక విద్యాధికారిని సీతాలక్ష్మి మాట్లాడుతూ చిన్నపిల్లలు దైవంతో సమానమని, వారికి ఉపకారం చేస్తే దేవుడికి సేవ చేసినట్లేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి

పిఆర్‌టియు టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్య క్షులు బోయిని పెల్లి ఆనం దరావు అన్నారు. మంగళ వారం రోజున పి ఆర్ టి యు టి ఎస్ కోడిమ్యాల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు లో భాగంగా పుడూరు నమిలకొండ చెప్యాల్ కోడిమ్యాల్ కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠ శాలల్లో సభ్యత్వ నమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండటం డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ వినియోగంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగిందని దాని మూలంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అంజయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజ మల్లయ్య నాయకులు రాజయ్య ప్రభుదాస్ పాల్గొన్నారు

## సౌర విద్యుత్ ఉత్పత్తి నిర్మాణ కేంద్రానికై స్థల పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందగిరి గ్రామంలో గ్రామ ఐక్య మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్ర నిర్వహించేందుకు మంగ మంగళవారం అడిషనల్ డిఆర్డిఒ సునీత స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు ఈ సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. పెగడపల్లి మండల ఐకెపి కార్యాలయంలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జున్న సోలార్ ఏజెన్సీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నారాయణ, ఏపీ ఎంలు శ్రీనివాస్, చక్రవర్తి, సమత, సీసీ రవికుమార్, వి ఏ అరుణ, వివో అధ్యక్షురాలు బత్తుల జ్యోతి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి తపస్ సభ్యత్వ అభియాన్ కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని అలాగే ఉపాధ్యాయుల మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్ లను , పెండింగ్ లో ఉన్న 4 డిఏ లను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు గుడిసె పూర్ణచందర్, కాశెట్టి రమేష్, శీలం రాజేష్, కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్, బక్కశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అభినందన సభను విజయవంతం చేయాలి

◆మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి , రాష్ట్ర గవర్నర్ కు ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఈనెల 17 ధర్మపురి లోని ఎస్ హెచ్ గార్డెన్ లో జరిగే అభినంద సభను బీసీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని రాములు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల నాయకులు కదారి తిరుపతి, కృష్ణ హరి, మందపల్లి అంజయ్య, సింగసాని స్వామి, చెట్ల కిషన్ ఆకుల విష్ణు, దీకొండ తిరుపతి, మందపల్లి సత్తయ్య, బోలపట్ల ఐలయ్య ,బొడ్డు రమేష్, లైసెట్టి శంకరయ్య ,లింగంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియా బస్తాల కొరత లేదు

◆ రైతులు ఆందోళన చెందవద్దు

◆మండల వ్యవసాయ అధికారి మహేష్

ఎండపల్లి ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా రైతులకు యూరియా బస్తాల కొరతలేదని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని పంటకాలానికి సరిపడా యూరియా మండల వ్యాప్తంగా ప్రస్తుతానికి 4802 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతు లు ఆందోళన చెంది ఒకేసారి పంటకాలానికి సరిపడా యూరియా తీసుకు వెళ్లకుండా పంటల దశలు వారిగా తీసుకెళ్లాలని అలాగే పంట రెండు మూడు దశలలో నానో యూరియా వాడకం వలన రైతులకు సాగు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి కే. మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు,

## బీసీల మహాధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరమ్ (బి సి పి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల మహాధర్నాలో మాజీ సీనియర్ మంత్రివర్యులు గోడిశెల రాజేశం గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి బీసీ నేత, ప్రజా ప్రతినిధి ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్ కు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన న్యాయవాది రామకృష్ణ రావు కు మరియు విద్యానగర్ వివేకానంద కమిటీ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన తన్నీరు పరంధాం ల కు మంగళ వారం ఎస్.కె.ఎన్.ఆర్ వాకర్స్ అసోసియేషన్ పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.



# నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
◆ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మరింత మెరుగ్గా విధుల నిర్వహణ
◆కోర్టు కేసులు, ఆర్‌టిఐ దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజాదర్బార్ దరఖాస్తులపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లాలో అధికారులు నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హై కోర్టు కేసులు, ఆర్‌టిఐ దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారు లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాటాడుతూ, కోర్టు కేసులను సరిగ్గా ఫాలో కాకపోవడం వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని, ప్రతి శాఖ తమ పరిధిలో కోర్టు కేసులను ఎప్పటి కప్పుడు ట్రాక్ చేయాలని, సరైన కౌంటర్ సకాలంలో ఫైల్ చేయాలని, మన దగ్గరి నుంచి కేసు సంబంధించిన డాక్యుమెంట్స్ ఫైల్ చేయాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులకు నిబంధనల ప్రకారం సమాధానం సకాలంలో పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండిరగ్ ఉండవద్దని అన్నారు. దిశ సమావేశం సంబంధించిన మీటింగ్‌పై తీసుకున్న చర్యలు రిపోర్ట్ రేపటి వరకు డిఆర్‌డిఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ సంబంధించి చెక్ లిస్ట్ ప్రతి శాఖ పంపాలని అన్నారు. ప్రతి నెలా జిల్లా అధికారులు తమ టూర్ డైరీ వివరాలు, ఓవరాల్ యాక్టివిటీ కలెక్టరేట్ హెచ్ విభాగానికి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శాఖపరమైన లక్ష్యాలు, వాటి సాధనకు తయారు చేసుకున్న ప్రణాళికలు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో సిబ్బంది నియామకం సంబంధించి ప్రతి అంశాన్ని కలెక్టరేట్ దృష్టికి తప్పనిసరిగా తీసుకొని రావాలని, ప్రభుత్వ





నిబంధనల ప్రకారం సజావుగా నియామకం జరిగేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎక్కడా కూడా అవినీతి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చాట్ జిపిటి, నోట్ బుక్ ఎల్ఎం వంటి టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీనిపై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- కమలాపూర్ ఎంజెపి బాయ్స్ స్కూల్, సిహెచ్‌సి, పిహెచ్‌సిల ఆకస్మిక తనిఖీ

కమలాపూర్, ప్రభాత వార్త:





కమలాపూర్ లోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరిష్ మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ ఎంజెపి బాలుర పాఠశాలను సందర్శించి, పాఠశాల తరగతి గదులలో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల యొక్క అభ్యసనాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క వసతుల గురించి అడిగి తెలుసుకొని ల్యాబ్స్ పరిశీలించారు. అనంతరం డైనింగ్ హాల్, స్టోర్ రూంలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కను నాటారు.

## - ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

మంగళవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించి మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలని అన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు అని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపిడివోని ఆదేశించారు. కమలాపూర్ లో ఏప రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది, అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆసుపత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ ఎస్. గౌతమ్ చౌహాన్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు, సిహెచ్‌సి సూపరిండెంట్ నరేష్, ఎంపిడివో బాబు, మండల తహాశీల్దార్ సురేష్, మండల విద్యాధికారి శ్రీధర్, ఎస్ఐ మధు, ఆర్ఐ శ్రీనివాస్, హెచ్ఈఓ రవీందర్, పిహెచ్ ఎన్. లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్టులు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున ఎన్గల్ రహదారి

◗పట్టించుకోని అధికారులు
◗ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
◗గ్రామానికి నిలిచిపోయిన బస్సు

చందుర్తి జులై 15 ప్రభాతవార్త:





ఇటీవల కురిసిన వర్షాలకు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారి కోతకు గురి కావడంతో రహదారి ప్రమాదకరంగా మారింది. రహదారి కోతకు గురై 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి కోతకు గురికావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భావించిన ఆర్టీసీ అధికారులు గ్రామానికి బస్సు సేవలను నిలిపివేశారు, దీనితో ఎన్గల్ గ్రామ ప్రజలే కాకుండా బండపల్లి గ్రామ ప్రజలు కూడా బస్సు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ముఖ్యంగా పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం రహదారి కొట్టుకపోయి ప్రమాదకరంగా మారుతుంది. రహదారికి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన అధికారులు పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి. రహదారి ప్రమాదకరంగా మారడంతో బా రి వాహనాలు రావడానికి ఇబ్బందిగా మారింది. ఈ విషయమైనా ఆర్ అండ్ బి ఏ ఈ నవ్య శ్రీ ని ప్రభాతవార్త వివరణ కోరగా రహదారి మరమ్మత్తుల కోసం ప్రతిపాదన పంపడం జరిగిందని నిధులు మంజూరు కాగానే పనులను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శి ద్వారా మరమ్మత్తులు చేయిస్తామన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

-రామగుండం ఎమ్మెల్యే
-సింగరేణి ఆధ్వర్యంలో వన మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముందు వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదనపు కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ, ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో కోటి రూపాయల విలువ చేసే నాలుగు లక్షల మొక్కలను నగరంలోని డివైడర్ల మధ్యలో నాటుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పెంచాలని, తద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. నగర సుందరీకరణలో భాగంగా ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ,లైటింగ్స్, పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక లక్ష్యం పట్టుదలతో చదువుకోవాలి

## నేత నిరుపేద విద్యార్థులకు చిరు కానుక

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:*








పట్టుదలతో చదువుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు. నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు. జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు.విద్యార్థులు పట్టదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు.ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. విద్యార్దులకు ఇబ్బందులు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డు పై జాగ్రత్తగా నడపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రక్త విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ విద్యార్థులకు ఎంపీ మంచి సైకిల్స్ అందించారని , వర్షా కాలంలో రోడ్లు స్కిడ్ అధికంగా అవుతాయని, విద్యార్థులు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంబించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

*భువనగిరి, జులై 15 ప్రభాతవార్త:*

జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగు సూచనలు, సలహాలు, చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోఅయన పాల్గొని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.గర్భిణీ ల ( జనన పూర్వ సంరక్షణ సేవలు) మెరుగుపరచాలని, గర్భిణీ ల ఆరోగ్యం పై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు హై రిస్క్ గర్భిణీ లను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన 52 మాతృ మరణాలపై సమీక్ష జరిపారు..జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన సమయంలో చికిత్సలు అందించి ,ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ లకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు.ఏఎన్ఎం, ఆశా లు గృహ సందర్శన చేసి గర్భిణీ ల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్, మాత్రలు, చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో , కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. యూపీహెచ్ సి లో గల సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు,, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు, సలహాలు , చికిత్స అందించాలని కోరారు. స్త్రీ,వైద్య నిపుణులు కవిత, నిర్మల,.... గర్భవతులకు అందిస్తున్న ప్రసవానికి ముందు, ప్రసవానంతర సేవల గురించి సూపర్ వైజర్లకు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు, వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,,మనోహర్ , స్త్రీ వైద్య నిపుణులు (గైనకాలజిస్టులు) డాక్టర్ నిర్మల, డాక్టర్ కవిత, పిల్లల వైద్య నిపుణులు డా,, కరణ్ రెడ్డి, డా,, మోహన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ రెహమాన్, డిప్యూటీ వైద్య శాఖ అధికారి యశోద, డా,, శిల్పిని, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామకృష్ణ రావు, పాల్గొన్నారు.

